


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు


ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి
- ఈఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధులకు మంత్రి నారా లోకేష్ వినతి
4

సీజేఐపై దాడియత్నం..
మంత్రి లోకేష్ ఖండన
8

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం



- అపరిశుభ్రతను తరిమేసే వాళ్లే నిజమైన వీరులు
- పారిశుద్ధ్య కార్మికులూ దేశసేవ చేస్తున్న వీరులే
- జనవరి 1కి జీరో వేస్ట్ రాష్ట్రంగా ఏపీ
- స్వచ్ఛతా అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు

3



# విద్యార్థుల కలలకు రెక్కలు తొడుగుదాం

## - పావలా వడ్డీకే విదేశీ విద్యా రుణాలు

- ❑ ప్రభుత్వమే గ్యారెంటీ ఇస్తుంది
- ❑ విదేశాల్లో చదవాలనుకునేవారికి ప్రభుత్వ హామీ
- ❑ అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడమే లక్ష్యం
- ❑ 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' అమలు బాధ్యత సంక్షేమ శాఖలదే
- ❑ సంక్షేమ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు

2

# మేధోమథనంతో మరింత మెరుగైన సేవలు



- ◆ పౌర సేవల్లో ప్రజల సంతృప్త స్థాయే ముఖ్యం
- ◆ ప్రభుత్వ శాఖల పనితీరుపై నెలవారీ ఆడిట్ జరగాలి
- ◆ వాట్సాప్ గవర్నెన్స్ వినియోగం మరింత పెరగాలి
- ◆ ఆర్టీజీఎస్, పౌర సేవలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ◆ డ్రోన్ సిటీకి ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన
- ◆ డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని నిర్ణయం

4

కేంద్రసాయం, రాష్ట్ర సహకారంతో

# తిరిగి గాడిలో విశాఖ స్టీల్‌ప్లాంట్

- ఏడాదిలో 25 శాతం నుంచి 79 శాతానికి చేరిన ఉత్పత్తి సామర్థ్యం
- ప్లాంట్ బలోపేతానికి పూర్తి సహకారం
- సమష్టి కృషితో గరిష్ఠ సామర్థ్యం సాధించాలి
- విశాఖ ఉక్కుపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2

చంద్రబాబు సమర్థ నాయకత్వం వల్లే...

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ



- ❑ స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీల వల్లే ఫార్చ్యూన్ 500 కంపెనీల రాక
- ❑ వచ్చే నెలలో ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభం
- ❑ ఈ నెల 14న గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం
- ❑ విశాఖలో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు రండి
- ❑ ఏపీలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను తెలుసుకోండి
- ❑ దిగ్గజ పారిశ్రామిక వేత్తలకు మంత్రి లోకేష్ ఆహ్వానం
- ❑ పెట్టుబడుల సదస్సుకు తరలిరావాలంటూ ముంబయిలో రోడ్ షో

7



5

## ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

*- టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌కు మంత్రి లోకేష్ వినతి*

## ఏపీకి అంతర్జాతీయ బ్రాండ్ కోసం సీఎం చంద్రబాబు తపన

- పరిశ్రమలకు అవసరమైన వర్క్‌ఫోర్స్ కోసమే స్కిల్ సెన్సస్ ప్రాజెక్ట్
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం
- ముంబయి రోడ్ షోలో పెట్టుబడిదారుల సందేహాలకు మంత్రి లోకేష్ సమాధానాలు

6

## టమోటా రైతులకు అండగా ఉంటాం

- వారిని అన్నివిధాలా ఆదుకుంటాం
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

9

## పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

- 2027లో ప్రధాని మోదీ చేతులమీదుగా జాతికి అంకితం
- పనుల ప్రగతిపై జలశక్తి మంత్రి సంతృప్తి
- గత ప్రభుత్వంలో జరిగిన నిర్లక్ష్యాన్ని వివరించాం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- ఢిల్లీలో కేంద్ర జలశక్తి సహాయ మంత్రితో సమీక్ష

9

## కల్తీ మద్యంపై జగన్ మాట్లాడటమా?

- ఆ అర్హత ఆయనకు లేదు
- జే బ్రాండ్స్‌తో వేలాది ప్రాణాలు తీశారు
- మంత్రి లోకేష్ మండిపాటు
- ఇప్పుడు కల్తీ మద్యం తయారీదారులను పట్టుకున్నదే మా ప్రభుత్వం
- నిందితుల్లో టీడీపీ వారున్నా అరెస్ట్ చేయించి, పార్టీ నుంచి సస్పెండ్ చేయించాం

6



## విద్యార్థుల కలలకు రెక్కలు తొడుగుదాం

# పావలావడ్డీకే విదేశీ విద్యా రుణాలు

- ప్రభుత్వమే గ్యారెంటీ ఇస్తుంది
- విదేశాల్లో చదవాలనుకునేవారికి ప్రభుత్వ హామీ
- అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడమే లక్ష్యం
- 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' అమలు బాధ్యత సంక్షేమ శాఖలదే
- సంక్షేమ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని విద్యార్థులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో వరం ప్రకటించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిమితి లేకుండా, ఎంతమంది విద్యార్థులైనా చదువుకునే వీలుండాలని చెప్పారు. అలాగే దేశంలో ఐఐటీ, ఐఐఎం, నీట్ వంటి ఉన్నత విద్య చదవాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింప చేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందని సీఎం స్పష్టం చేశారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామన్నారు. మరోవైపు బీసీ విద్యార్థులకు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమంపై మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఫరూఖ్, సవిత, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

### అందరికీ నాణ్యమైన విద్య అందాలి

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనేది తన సంకల్పమని, అధికారులు ఇందుకోసం కృషి చేయాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు ఏడాదిలోగా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. గురుకులాల్లో ఆరోగ్యకర పరిస్థితులు ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. నసనకోట, ఆత్మకూరు బీసీ బాలికల పాఠశాలను రూ.2.65 కోట్లతో జూనియర్ కాలేజీగా ఉన్నతీకరించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. అలాగే తల్లికి వందనం పథకం నుంచి స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్‌కు నిధులు ఇస్తామని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.1,700 కోట్లు కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులే రూ.900 కోట్లు చెల్లించారని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఇంకా యాజమాన్యాలకు సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం చెల్లించాల్సి ఉందని వివరించారు.

### అన్నివర్గాలు బలోపేతం కావాలి

సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసే బాధ్యత తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఇమామ్‌లు, పాస్టర్లకు బకాయిలు ఏమైనా ఉంటే వెంటనే విడుదల చేయాలని... అలాగే హజ్ యాత్రకు దరఖాస్తుల గడువును పెంచేందుకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వక్ఫ్ ప్రాపర్టీ ఆడిట్ జరిగింది... అయితే ప్రస్తుతం వాటి ఆస్తుల స్థితిగతులు తెసుకునేందుకు మదింపు జరగాలన్నారు. ఆదరణ-3 కింద ఇచ్చే పనిముట్లు ఆధునికంగా, ఆయా కులవృత్తులకు ఉపయోగకరంగా ఉండాలని సీఎం అన్నారు. రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. వెనుకబడిన వర్గాల ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలన్నారు. మత్స్యకారవర్గాలు సీ వీడ్ లాంటి నూతన ప్రత్యామ్నాయాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలన్నారు. వెనుకబడిన వర్గాలను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని, ప్రభుత్వం ఈ వర్గాలపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణతోనే ఆయా వర్గాలు ఎక్కువ ఆదాయాన్ని పొందగలవని చెప్పారు. అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా...అందరికీ సంక్షేమ ఫలాలు దక్కేలా...అధికార యంత్రాంగం చూడాలని, సంతృప్తి పరచాలని సీఎం సూచించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి న్యాయపరమైన ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పురోగతిలో ఉన్న నెల్లూరు, ఏలూరు, కర్నూలు బీసీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 64 కులాల కార్పొరేషన్లలో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాల్ని అధ్యయనం చేసేందుకు వర్క్ షాపు నిర్వహించాలని సూచించారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థుల్లో ఈ ఏడాది ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వారిలో కొందరు విద్యార్థులు సమీక్షా సమావేశానికి ముందు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సీఎం చంద్రబాబు.. ఉన్నత విద్యలో మరింత రాణించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

---

## కేంద్రసాయం, రాష్ట్ర సహకారంతో

# తిరిగి గాడిలో విశాఖ స్టీల్‌ప్లాంట్

- ఏడాదిలో 25 శాతం నుంచి 79 శాతానికి చేరిన ఉత్పత్తి సామర్థ్యం
- ప్లాంట్ బలోపేతానికి పూర్తి సహకారం
- సమష్టి కృషితో గరిష్ఠ సామర్థ్యం సాధించాలి
- విశాఖ ఉక్కుపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): విశాఖ ఉక్కుకర్మాగారం పటిష్టతకు, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాది కాలంలో కేంద్ర సాయం, రాష్ట్ర ప్రభుత్వ సహ కారంతో ప్లాంట్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి వచ్చిందని... ఇది ఆహ్వానించదగిన పరిణామంగా సీఎం పేర్కొన్నారు. ప్లాంట్‌ని నష్టాల నుంచి బయట పడేయడానికి, బలోపేతం చేయడానికి యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సి ఉందన్నారు.గత ఏడాది కాలంలో తీసుకున్న చర్యలు, సమష్టి నిర్ణయాలు, సమన్వయం కారణంగా ప్లాంట్ మంచి ఫలితాలు సాధిస్తోందని సీఎం అభిప్రాయ పడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను బలోపేతం చేయడంతో పాటు గరిష్ఠ ఉత్పత్తి స్థాయికి తీసుకువెళ్లే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో తీసుకున్న చర్యల ను, వచ్చిన ఫలితాలను సమీక్షించారు.

### స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సమష్టి కృషి

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి ఆర్థిక సాయం తెచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో కేంద్రం ప్లాంట్ పరిరక్షణ కోసం రూ.11,440 కోట్ల సాయం అందించింది. ఇందులో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో ఆ నిధుల్ని వినియోగించి ప్లాంట్‌ను గాడిన పెట్టే పనులు చేపట్టారు. ఏడాది కాలంలో అటు కేంద్ర సాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో అందిస్తున్న సహకారంతో ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్లాంట్ సామర్థ్యంలో 25 శాతం మాత్రమే ఉత్పత్తి జరగ్గా.... ఈ సెప్టెంబర్‌లో అది 79 శాతానికి చేరింది. ఇది మంచి పరిణామం అని దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని స్టీల్ ప్లాంట్ అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. మూడవ త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతం ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని సీఎం సూచించారు. దీని కోసం అంతా సమష్టిగా పనిచేయాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు, తిరిగి పూర్వవైభవం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని సీఎం తెలిపారు. ప్లాంట్ పనితీరు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేస్తామని స్టీల్ ప్లాంట్ అధికారులకు తెలిపారు. అలాగే ప్రతినెలా సీఎస్ స్థాయిలో ప్లాంట్‌పై రివ్యూ చేయాలని ప్లాంట్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జీవీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.









# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

- అపరిశుభ్రతను తరిమేసే వాళ్లే నిజమైన వీరులు
- పారిశుద్ధ్య కార్మికులూ దేశసేవ చేస్తున్న వీరులే
- జనవరి 1కి జీరో వేస్ట్ రాష్ట్రంగా ఏపీ
- స్వచ్ఛతా అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు



విజయవాడ (చైతన్యరథం): పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్నచూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆంధ్ర లేదని చంద్రబాబు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. జై స్వచ్ఛ సేవక్ అంటూ నినాదం చేస్తూ.. సభికులతో స్వచ్ఛ సేవక్‌లకు జై కొట్టించారు. అనంతరం.. మన ఇల్లు, మన ఊరు, మన వీధులను నిరంతరం శుభ్రంగా ఉంచుతోన్న పారిశుద్ధ్య కార్మికులకు వందనం అంటూ ముఖ్యమంత్రి ప్రసంగం ప్రారంభించారు. స్వచ్ఛాంధ్ర సాధన మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అపరిశుభ్రతను తరిమేసే వాళ్లు నిజమైన వీరులు. ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనికులు టెర్రరిస్టులను ఏరి వేశారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేసే పారిశుద్ధ్య కార్మికులు కూడా వీరులే. స్వచ్ఛ భారత్ పేరుతో కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తోంది. కానీ గత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయింది. గత పాలకులు చెత్త పన్ను వేశారు.. చెత్తను వదిలేశారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల మేర చెత్తను గత ప్రభుత్వం వదిలేసిపోయింది. తిరుమలను కూడా అపరిశుభ్రంగా మార్చారు. మేం చెత్త పన్నును రద్దు చేశాం... చెత్తననూ తొలగించాం. లెగసీ వేస్ట్ తొలగించిన మంత్రి నారాయణకు, మున్సిపల్ సిబ్బందికీ అభినందనలు. అక్టోబర్ 2 లక్ష్యంగా పెడితే అంతకు ముందుగానే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్తను విజయవంతంగా తొలగించారని సీఎం చంద్రబాబు అభినందించారు. జనవరి 1 నాటికి ఏపీని జీరో వేస్ట్ రాష్ట్రంగా చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. త్వరలో 100 స్వచ్ఛ రధాలను అందుబాటులోకి తెస్తాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేవాళ్లను గౌరవించుకోవాలి. ప్రతి కార్యాలయంలో, రోడ్ల మీద... ఇలా అన్ని చోట్లా పరిశుభ్రతే కన్పించాలి. స్వచ్ఛమైన, పచ్చనైన, ఆరోగ్యకరమైన రాష్ట్రం కోసం పని చేద్దాం. మన రాష్ట్రంలోని వివిధ నగరాలు జాతీయ స్థాయిలో అవార్డులు దక్కించుకున్నాయి. స్వచ్ఛాంధ్ర సాధ్యం కాకుండా.. స్వర్ణాంధ్ర సాధ్యం కాదు. సింగపూర్ దేశంలో స్వచ్ఛత పై అధ్యయనం చేసి గతంలో ఉమ్మడి రాజధాని హైదరాబాద్ లో అమలు చేశాం. రాత్రిపూట క్లీనింగ్ విధానం కూడా అమలు చేశాం. గ్రీన్ పాస్ పోర్టు ద్వారా విద్యార్థులలో చెట్లు పెంచే అలవాటును పెంచుతున్నాం. యూజ్ అండ్ త్రో పాలసీ కాదు... యూజ్-రికవర్-రీ యూజ్ పాలసీ అమలు చేస్తున్నాం.

## అవార్డులు ప్రదానం

స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు సీఎం అవార్డులు ప్రదానం చేశారు. 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులు, జిల్లా స్థాయిలో 1,257అవార్డులు విజేతలకు అందించారు. స్వచ్ఛ మున్సిపాల్టీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో అవార్డులు ఇచ్చారు.

స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు అవార్డులు అందుకున్నాయి. మంగళగిరి -తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు పొందాయి. స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్‌ఎల్ పురం, కోనసీమలోని లొల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడపజిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా ముఖ్యమంత్రి అవార్డులు ప్రదానం చేశారు.

ఈకార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, పలువురు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మేధోమథనంతో మరింత మెరుగైన సేవలు

- పౌర సేవల్లో ప్రజల సంతృప్త స్థాయే ముఖ్యం
- ప్రభుత్వ శాఖల పనితీరుపై నెలవారీ ఆడిట్ జరగాలి
- వాట్సాప్ గవర్నెన్స్ వినియోగం మరింత పెరగాలి
- ఆర్టీజీఎస్, పౌర సేవలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డ్రోన్ సిటీకి ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన
- డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని నిర్ణయం



అమరావతి (చైతన్యరథం): వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవలు మరింత మెరుగు పరిచేందుకు అధికారులు మేధోమథనం జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పౌర సేవల్లో ప్రజల సంతృప్త స్థాయే ప్రభుత్వానికి ముఖ్యమని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఆర్టీజీఎస్, పౌర సేవలపై ప్రజల సంతృప్త స్థాయిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సమాచార శాఖ మంత్రి కె.పార్ధసారథి, సీఎస్ కే.విజయానంద్, ఐటీ, ఆర్టీజీఎస్, సీఎంఓ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవల్లో ప్రజల సంతృప్త స్థాయి పెంచడంపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రజల నుంచి ఐవీఆర్ఎస్‌తో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా వెల్లడిస్తున్న అభిప్రాయాల్లో సానుకూలత ఏ స్థాయిలో ఉంది, అసంతృప్తి ఎక్కడెక్కడ ఉందన్న సమాచారాన్ని క్రోడీకరించాలని సూచించారు. తద్వారా సమస్య మూలాలను కనుగొని వాటిని వేగంగా పరిష్కరించటం ద్వారా ప్రజల్లో సంతృప్త స్థాయిని మరింత మెరుగుపరుచుకోవచ్చని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ డేటా లేక్‌లో అపారమైన సమాచారం నిక్షిప్తమై ఉందని తద్వారా డేటా ఆధారిత నిర్ణయాలను వేగంగా తీసుకునేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రం యూనిట్‌గా ప్రభుత్వం 19 విభాగాల ద్వారా అందిస్తున్న సేవలపై ప్రతీ రోజూ దృష్టి సారించాలని అలాగే ప్రతీ 15 రోజులకూ ఒకసారి సమాచార సేకరణ చేయాలని సూచించారు. వీటిపై ప్రతీ నెలా ఆడిట్ నిర్వహించి ప్రతీ మూడు నెలలకూ ఓ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. దీనికోసం రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గం స్థాయిలో సమాచారం తీసుకుని విశ్లేషించాలని పేర్కొన్నారు. 15 నెలలుగా ప్రజల్లో సంతృప్త స్థాయి క్రమంగా మెరుగుపడుతోందని ఇది మరింత పెరగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవల్లో ప్రజలు ఎలా స్పందిస్తున్నారన్నదే ప్రధాన అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా రెవెన్యూ రికార్డులు తారుమారై వివాదాలు పెరిగాయని... వాటిని సరిచేస్తున్నట్టు సీఎం తెలిపారు.

## ప్రధాని మోదీ చేతుల మీదుగా డ్రోన్ సిటీకి శంకుస్థాపన

ప్రజలకు అందిస్తున్న సేవల ప్రమాణాలను మెరుగుపరుచుకుని సంతృప్త స్థాయిని పెంచుకోవాలని సీఎం సూచించారు. ప్రభుత్వ శాఖలు, అధికారులు, ఉద్యోగుల పనితీరు విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంలో నైపుణ్యాలు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో సాంకేతిక కారణాల వల్ల కొందరికి పథకాలు అందడం లేదని, అలాంటివారి అర్హతలు పరిశీలించి వారు కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు పొందేలా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వాట్సాప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్న 730 సేవల వినియోగం మరింతగా పెంచేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్సు ద్వారా సులభంగా అందుతాయనే భావన ప్రజల్లో విస్తృతమైతే ఎక్కువగా వినియోగించే ఆస్కారం ఉంటుందన్నారు. దీనికి తగినట్టుగా ప్రజల్లో అవగాహన మరింత పెంచాలని సూచించారు. డ్రోన్ల వినియోగానికి సంబంధించి ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రైవేటు వినియోగం కూడా పెరిగేందుకు ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వైద్య రంగంతో పాటు వ్యవసాయ రంగంలోనూ డ్రోన్ల వినియోగం మరింతగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటనకు వస్తున్న దృష్ట్యా డ్రోన్ సిటీకి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ సహా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు

- ట్రాఫిగురా సీఈవో సచిన్ గుప్తాతో భేటీలో మంత్రి నారా లోకేష్ వినతి



ముంబయి (చైతన్యరథం): ఏపీలో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాలని ప్రఖ్యాత ట్రాఫిగురా ఇండియా (Trafigura India) సీఈవో సచిన్ గుప్తాకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. లాజిస్టిక్స్, చమురు, ఖనిజాలు, ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో పేరెన్నికగన్న ట్రాఫిగురా ఇండియా సీఈవో సచిన్ గుప్తాతో సోమవారం ముంబయిలో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 243.2 బిలియన్ డాలర్ల వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిన ట్రాఫిగురా... ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో 1.4 బిలియన్ డాలర్ల విలువైన ఎల్ఎన్‌జీ సరఫరా ఒప్పందం చేసుకుంది. విశాఖపట్నం పోర్టు నుంచి బొగ్గు, జింక్, అల్యూమినియం వంటి వస్తువులను ఎగుమతి చేస్తోంది. ట్రాఫిగురా సంస్థ ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తుల రవాణా, మెటల్, మినరల్స్, బల్క్ కమాడిటీస్ రవాణా, గ్యాస్, పవర్, రెన్యువబుల్ ఎనర్జీ, షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ట్రాఫిగురా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కోల్డ్ స్టోరేజి, ఎగుమతి మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. భారత్‌లో ఏపీ ప్రధాన బియ్యం ఉత్పత్తిదారు మాత్రమే కాకుండా, దేశంమొత్తం మీద 70శాతం రొయ్యలు ఏపీలోనే ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో సరుకు నిల్వలకు అధునాతన వేర్ హౌసింగ్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయండి. పునరుత్పాదక ఇంధన రంగంలో దూసుకుపోతున్న ఏపీలో విద్యుత్ వాణిజ్యంలో భాగస్వామ్యం వహించండి. కాకినాడ లేదా విశాఖపట్నంలో ఎల్ఎన్‌జీ రీగ్యాసిఫికేషన్ టెర్మినల్‌ను ఏర్పాటుచేసి గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి సహకారం అందించండి. విశాఖపట్నం పోర్టు నుంచి ఈ ఏడాది 82.62 మిలియన్ టన్నుల సరుకు రవాణా నమోదైన నేపథ్యంలో... విశాఖలో కమోడిటీ ట్రేడింగ్ డెస్క్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

## ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధిలో
# భాగస్వామ్యం వహించండి

- ఈఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధులకు మంత్రి నారా లోకేష్ వినతి

ముంబయి (చైతన్యరథం): ఏపీలో ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించాలని గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్ఆర్ గ్రూప్(ESR Group)ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతో మంత్రి లోకేష్ ముంబయి లోని తాజ్‌ల్యాండ్స్ హోటల్‌లో సోమవారం భేటీ అయ్యారు. ఈఎస్ఆర్ గ్రూప్ ఆసియా-పసిఫిక్‌లో 154 బిలియన్ డాలర్ల ఆస్తులు, భారత్‌లో 1.7 బిలియన్ డాలర్ల ఆస్తులతో 2.8 మిలియన్ చదరపు మీటర్ల గ్రాస్ ఫ్లోర్ ఏరియా కలిగి ఉంది. రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, డేటా సెంటర్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ, ఇండస్ట్రియల్ పార్కులపై ఈఎస్ఆర్ గ్రూప్ దృష్టి సారిస్తోంది. ఈ భేటీలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విజనరీ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఇటీవల ఏపీ ప్రభుత్వం ఆమోదించిన ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ 4.0 పెట్టుబడులకు అనుకూలంగా ఉందని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి మార్గాల్లో 1,000 ఎకరాలకు పైగా మెగా ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తున్నాం. ఏపీఐఐసీతో కలిసి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి. ఆంధ్రప్రదేశ్‌లోని పోర్టుల సమీపంలో 3-5 పెద్ద లాజిస్టిక్స్ పార్కులను అభివృద్ధి చేయబోతున్నాం. విశాఖపట్నం పోర్టు, కాకినాడ పోర్టు వద్ద మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు ఏర్పాటు చేయండి. దేశంలో 70శాతం రొయ్యలను ఉత్పత్తి చేస్తున్న ఏపీలో కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టండి. ఆంధ్రప్రదేశ్ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఈఎస్ఆర్ ప్రతినిధులకు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు.



# ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

## - టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌కు మంత్రి లోకేష్ వినతి

ముంబయి (చైతన్యరథం): ఏపీలో మరిన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని దిగ్గజ సంస్థ టాటా గ్రూప్‌ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి నారా లోకేష్ ముంబయిలో సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాట్కర్, టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో రాష్ట్ర అగ్రనేతల సమక్షాన ఈ నెలలో నిర్వహించనున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా వారిని ఆహ్వానించారు. టాటా పవర్ రెన్యూవబుల్స్ (Tata Power Renewables) ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధి చేసే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసే మార్గాన్ని అన్వేషించాలని, రాష్ట్రంలో



సెల్, మాడ్యూల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో టాటా ఎల్క్సి (Tata Elxsi) రీజనల్ ఆఫీస్/ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, తూర్పుతీరంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించండి. ఆంధ్రప్రదేశ్‌లో సాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికిల్స్ (SDVs), అటానమస్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీస్, ఖాూం, Gen AI ఆధారిత మొబిలిటీ లేదా మెడ్‌టెక్ ఇన్నోవేషన్‌ల వంటి రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**శ్రీసిటీలో ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయండి**

టాటా ఆటోకాంప్ (Tata AutoComp) ఆధ్వర్యాన శ్రీసిటీలో ఎలక్ట్రిక్ వాహన భాగాలు, అధునాతన కంపోజిట్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు స్థాపించే అవకాశాలను అన్వేషించండి. ఇందుకు అవసరమైన భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రభుత్వం అందిస్తుంది. పెట్టుబడి పరిమాణాన్ని ఆధారంగా తీసుకుని ఈవీ, ఎలక్ట్రానిక్ భాగాల తయారీ విధానంలో ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది. శ్రీసిటీలో ఇంజనీరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి అవకాశాలను పరిశీలించండి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (Tata Advanced Systems Limited) నేతృత్వాన ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సంబంధించిన ఉత్పత్తి యూనిట్‌ను స్థాపించడానికి అవకాశాలను అన్వేషించండి. రక్షణ, భద్రతా వ్యవస్థల రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటులో ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించండి. టాటా ఎలక్ట్రానిక్స్ (Tata Electronics) ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్‌లో ూూూ సదుపాయం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించండి. ఇందు కోసం అవసరమైన భూమిని కోరుకున్న ప్రదేశంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద అందించడానికి సిద్ధంగా ఉన్నాం. మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్/ టెక్నాలజీ రంగాల్లో కోర్సులు రూపొందించడం లేదా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనలో ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించండి. టాటా కెమికల్స్ (Tata Chemicals) నేతృత్వాన మచిలీపట్నం లేదా మూలపేట పోర్టులకు సమీపంలోని ఉప్పు భూముల వద్ద సోడా యాష్ ఉత్పత్తి యూనిట్ స్థాపనకు అవకాశాలను అన్వేషించండి. ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ (ST Telemedia Global Data Centre) ఆధ్వర్యాన విశాఖపట్నం డేటా సిటీ ప్రాంతంలో AI రెడీ డేటా సెంటర్ క్యాంపస్ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

## విశాఖలో లగ్జరీ టౌన్‌షిప్ ప్రాజెక్ట్

**- ఏర్పాటు చేయాలని రుస్తోంజీ గ్రూప్ చైర్మన్ బొమన్ ఇరానీని కోరిన మంత్రి లోకేష్**



ముంబయి (చైతన్యరథం): రుస్తోంజీ గ్రూప్ (=బర్శీఎయవవ ప్రతీశీబజూ) చైర్మన్ బొమన్ ఇరానీతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబయిలో సోమవారం భేటీ అయ్యారు. రుస్తోంజీ గ్రూప్ దేశవ్యాప్తంగా 25 మిలియన్ చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంగల లగ్జరీ ఫ్లాట్లను అభివృద్ధి చేసింది. మరో 43 మిలియన్ చదరపు అడుగులకు పైగా ప్రాజెక్టులు పైప్ లైన్‌లో ఉన్నాయి. గేటెడ్ కమ్యూనిటీలు, టౌన్‌షిప్‌ల నిర్మాణంలో రుస్తోంజీ సంస్థ దేశంలో పేరెన్నికగన్న సంస్థ. బొమన్ ఇరానీతో భేటీలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంలో లగ్జరీ టౌన్ షిప్ నిర్మాణం చేపట్టాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.



## ఏపీలో 3-డీ ప్రింటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

**- ఏర్పాటు చేయాలని హెచ్‌పీ ఇన్క్ ఎండీ ఇప్సితా దాస్ గుప్తాతో మంత్రి లోకేష్ భేటీ**

ముంబయి (చైతన్యరథం): ఏపీలో 3-డీ ప్రింటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని ప్రఖ్యాత హెచ్‌పీ ఇన్క్ సంస్థను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. హెచ్‌పీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఎండీ (భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక) ఇప్సితా దాస్ గుప్తాతో మంత్రి నారా లోకేష్ ముంబయిలో సోమవారం భేటీ అయ్యారు. ప్రపంచవ్యాప్తంగా 170 దేశాల్లో పర్సనల్ కంప్యూటింగ్, ప్రింటింగ్ సొల్యూషన్స్, హైబ్రిడ్ వర్క్ సొల్యూషన్స్ అండ్ గేమింగ్ వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెచ్‌పీ ఇన్క్ (HP Inc.) 2024-25 ఆర్థిక సంవత్సరంలో 53.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. భారత్‌లో రూ.17వేల కోట్ల రూపాయలకు పైగా వ్యాపారం చేసిన హెచ్‌పీ సంస్థ... ఐటీ హార్డ్ వేర్ పీఎల్ఐ స్కీమ్ కింద లబ్ధిపొందిన 27సంస్థల్లో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా ఇప్సితా దాస్ గుప్తాతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఏపీలో 3 డీ ప్రింటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.



2019లో HP Inc. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం చేసి 3 డీ ప్రింటింగ్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE) ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అయితే ఆ తర్వాత పరిణామాల్లో అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలుచేస్తున్న నేపథ్యంలో తక్షణమే ఏపీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఏపీ ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఇందుకు అవసరమైన అన్ని వసతులను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇటీవలి కాలంలో డిక్సన్‌తో కలిసి భారతదేశంలో తన ఉత్పత్తిని HP రెట్టింపు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0 కింద PCలు, ల్యాప్‌టాప్‌లు, వర్క్‌స్టేషన్ అసెంబ్లింగ్ (ప్రతి సంవత్సరం 5 లక్షల నుండి 10 లక్షల యూనిట్లు సామర్థ్యంతో), HP మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను నెలకొల్పండి. ఎలక్ట్రానిక్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో పీసీ కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ పార్క్‌లను (మదర్‌బోర్డులు, డిస్ ప్లేలు, బ్యాటరీలు, ఛార్జర్లు) అభివృద్ధి చేయండి. అలాగే HP సప్లై చైన్ భాగస్వాములను (Foxconn, Quanta, Inventec) ఆంధ్రప్రదేశ్‌కి రప్పించేలా సహకారం అందించండి. సెమీకండక్టర్ పాలసీ లింకేజీలతో కూడిన సమగ్ర క్లస్టర్ ఏర్పాటులో భాగస్వామ్యం వహించండి. న్రూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కంప్యూటింగ్ (Omni బ్రాండ్ అభివృద్ధి), సస్టయినబుల్ ప్యాకేజింగ్ సొల్యూషన్లలో భారత మార్కెట్‌కు అనుగుణంగా స్థానిక ఉత్పత్తుల అభివృద్ధిపై దృష్టి సారించండి. విశాఖపట్నం లేదా అమరావతిలో R&D సెంటర్‌ను ఏర్పాటుచేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.



# ఏపీలో బ్లూస్టార్ ఆర్ అండ్ డీ కేంద్రం

**- ఏర్పాటు చేయాలని సంస్థ సీఎండీ వీర్ అద్వానీకి మంత్రి నారా లోకేష్ వినతి**




ముంబయి (చైతన్యరథం): ఏపీలో బ్లూ స్టార్ ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆ సంస్థ అధినేతను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. బ్లూస్టార్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) వీర్ అద్వానీతో మంత్రి నారా లోకేష్ సోమవారం ముంబయిలో భేటీ అయ్యారు. ఎయిర్ కండీషనింగ్ సొల్యూషన్స్ (రెసిడెన్షియల్, కమర్షియల్), కమర్షియల్ రిఫ్రిజిరేషన్, కోల్డ్ చైన్, ఎంఈపీ కాంట్రాక్టింగ్ (Mechanical, Electrical, Plumbing, Fire-fighting), ఎలక్ట్రో మెకానికల్ ప్రాజెక్టులు, వాటర్ ప్యూరిఫయర్లు, ఎయిర్ ప్యూరిఫయర్ల తయారీలో పేరెన్నికగన్న బ్లూస్టార్ సంస్థ... 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.11,977 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. భారత్‌లో 2వ అతిపెద్ద హోమ్ గ్రోన్ ఏసీ కంపెనీగా అవతరించిన బ్లూస్టార్... 2 మిలియన్ రూమ్ ఏసీల తయారీ సామర్థ్యంతో పనిచేస్తోంది. ఈ సందర్భంగా వీర్ అద్వానీతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... బ్లూస్టార్ సంస్థ తిరుపతి శ్రీసిటీలో విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో రూ.900కోట్లతో చేపట్టిన విస్తరణ ప్రణాళిక 2026 నాటికే పూర్తిసామర్థ్యంతో పనిచేసేలా పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఏపీలోని ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఆర్ అండ్ డీ కేంద్రం స్థాపనను ప్రోత్సహిస్తుంది. దేశంలో బ్లూ స్టార్ ఏకైక ఆర్ అండ్ డీ కేంద్రం ముంబైలో పనిచేస్తోంది. దక్షిణ భారతదేశంలో బ్లూ స్టార్ మొదటి ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటు చేయండి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న IT&GCC పాలసీ 4.0 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్లోబల్ ఐటీ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డేటా సెంటర్ కూలింగ్ సొల్యూషన్లపై ఏపీ ప్రభుత్వంతో బ్లూ స్టార్ లిమిటెడ్ సంస్థ కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# కల్తీ మద్యంపై జగన్ మాట్లాడటమా?

- ఆ అర్హత ఆయనకు లేదు
- జే బ్రాండ్స్‌తో వేలాది ప్రాణాలు తీశారు
- మంత్రి లోకేష్ మండిపాటు
- ఇప్పుడు కల్తీ మద్యం తయారీదారులను పట్టుకున్నదే మా ప్రభుత్వం
- నిందితుల్లో టీడీపీ వారున్నా అరెస్ట్ చేయించి, పార్టీ నుంచి సస్పెండ్ చేయించాం



కల్తీ మద్యంపై విమర్శించే అర్హత వైసీపీ అధినేత జగన్‌కు ఎక్కడుందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. కల్తీ మద్యం తయారీదారులను పట్టుకున్నదే తమ ప్రభుత్వం అన్నారు. నిందితుల్లో టీడీపీ నేతలున్నా అరెస్ట్ చేయించింది మా ప్రభుత్వం. నిందితుల్లో ఇద్దరు మా పార్టీ వారుంటే తక్షణమే వారిని తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేశారు మా అధ్యక్షుడు. జగన్ ఐదేళ్ల పాలనలో ఏం చేశారో మరిచిపోయి ఆరోపణలు చేయొద్దు. డబ్బు కక్కుర్తితో జే బ్రాండ్స్‌తో వేల మంది ప్రజల ప్రాణాలు తీశారు. మీ జమానాలో జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యం తాగి ప్రజలు చనిపోతే, సహజమరణాలని నిందితులను కాపాడే ప్రయత్నం చేశారు. పోతే పోయారు... ఇంకా ఏడుస్తారేంటి.. అంటూ మీ ప్రభుత్వంలో మంత్రి జోగి రమేష్ అహంకారపు మాటలను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యంని చంపి డెడ్‌బాడీ డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుని అప్పటి నుంచి ఇప్పటివరకూ పార్టీ నుంచి కనీసం సస్పెండ్ కూడా చేయలేదు సరికదా.. ఇంటికి పిలిపించుకుని భోజనం పెట్టి సన్మానించారు. కల్తీ మద్యం గురించి, నిందితులకు వత్తాసు పలకడం గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడుంది జగన్ అని ఎక్స్‌లో మంత్రి లోకేష్ మండిపడ్డారు.

# విశాఖలో మైండ్ స్పేస్ బిజినెస్ పార్క్ ఏర్పాటు చేయండి

**- రహేజా గ్రూప్ ప్రెసిడెంట్ నీల్ రహేజాతో భేటీలో మంత్రి లోకేష్ వినతి**



ముంబయి (చైతన్యరథం): విశాఖలో మైండ్ స్పేస్ బిజినెస్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రఖ్యాత రహేజా గ్రూప్‌నకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. రహేజా గ్రూప్ ప్రెసిడెంట్ నీల్ రహేజాతో ముంబయిలో సోమవారం మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. రెసిడెన్షియల్, కమర్షియల్ రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ, రిటైల్ మాల్స్, రిటైల్స్ స్టోర్స్, ఐటీ సెజ్‌లకు పవర్ డిస్ట్రిబ్యూషన్ వ్యాపార రంగంలో పేరెన్నికగన్న రహేజా గ్రూప్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.12 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రహేజా గ్రూప్‌నకు చెందిన 3 లిస్టెడ్ ఎన్‌టైటిల్స్ మార్కెట్ క్యాపిటల్ రూ.100 బిలియన్లకు పైగా ఉంది. భారత్‌లో 54 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-ఏ ఆఫీస్ స్పేస్‌ను అభివృద్ధి చేసిన రహేజా గ్రూప్ దేశంలో 2వ అతిపెద్ద కమర్షియల్ స్పేస్ డెవలపర్‌గా నిలచింది. నీల్ రహేజాతో భేటీలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో 100-150 ఎకరాల విస్తీర్ణంలో 10o మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్- ఏ కార్యాలయ స్థలంతో మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని కోరారు.

రహేజా గ్రూప్-ప్రిన్స్‌టన్ డిజిటల్ గ్రూప్ భాగస్వామ్యాన్ని ఉపయోగించి దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ హబ్‌ను (హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్) ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్ పునరుత్పత్తి శక్తి సమృద్ధిగా ఉండటం, తీర ప్రాంత కనెక్టివిటీ (సబ్‌మరైన్ కేబుల్స్ కోసం), రాయితీతో పరిశ్రమలకు అవసరమైన భూమి లభ్యత వంటి ప్రత్యేక ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తోంది. అమరావతి రాజధానికి సేవలందించే విధంగా 5 స్టార్ బిజినెస్ హోటల్ (వెస్టిన్ / జీఔ మారియట్)ను అమరావతిలో ఏర్పాటుచేయండి. విశాఖపట్నంలో వ్యాపార, వినోద విభాగాలను లక్ష్యంగా బీచ్ రిసార్ట్ ప్రాపర్టీ రిటైల్ అండ్ మాల్ నెట్‌వర్క్ ఏర్పాటుపై దృష్టిసారించండి. ప్రస్తుతం విశాఖలో నిర్మాణంలో ఉన్న ఇనార్బిట్ మాల్‌ను త్వరగా పూర్తిచేసి, విజయవాడ, అమరావతిలో అదే తరహా మాల్స్ అభివృద్ధి చేయండి. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలోని 8-10 నగరాల్లో షాపర్స్ స్టాప్ రిటైల్ స్టోర్లను విస్తరించండి. అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రీమియం అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులను (రహేజా హోమ్స్) ప్రారంభించాలని మంత్రి లోకేష్ కోరారు.

## ఏపీకి అంతర్జాతీయ బ్రాండ్ కోసం

# సీఎం చంద్రబాబు తపన

- పరిశ్రమలకు అవసరమైన వర్క్‌ఫోర్స్ కోసమే స్కిల్ సెన్సెస్ ప్రాజెక్ట్
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం
- ముంబయి రోడ్ షో లో పెట్టుబడిదారుల సందేహాలకు మంత్రి లోకేష్ సమాధానాలు



ముంబయి (చైతన్యరథం): రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న పరిశ్రమలకు నైపుణ్యాలను సమకూర్చేందుకే స్కిల్ సెన్సస్ ప్రారంభించాం, దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా యువతలో నైపుణ్యాలను అంచనావేసి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. నవంబర్‌లో విశాఖలో నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ముంబయిలో నిర్వహించిన రోడ్ షో లో పలువురు పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... నైపుణ్యం పోర్టల్‌ను నవంబర్‌లో ప్రారంభించబోతున్నా మన్నారు. దీనిద్వారా పరిశ్రమదారులు, యువత, స్కిల్ భాగస్వాములు ఒకే వేదికపైకి వస్తారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కేజీ టు పీజీ వరకు కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తాం. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు భారత్‌లో.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయి. యూఏఈతో మా భాగస్వామ్యం చాలా బలంగా ఉంది. త్వరలో ముఖ్యమంత్రి యూఏఈ వెళ్లి అక్కడ పరిశ్రమదారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. దీనిద్వారా ఇరుదేశాల నడుమ సహకారాన్ని పెంపొందించేందుకు కృషిచేస్తున్నాం. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో వెనక్కి వెళ్లిన సింగపూర్ తిరిగి తమ ఒప్పందాలను పునరుద్ధరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచస్థాయి బ్రాండ్ తేవాలన్న లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి లోకేష్ తెలిపారు.

### స్టార్టప్ ఎకో సిస్టమ్

వ్యవసాయాధార రాష్ట్రమైన ఏపీలో హార్టీకల్చర్, పంట వైవిధ్యీకరణపై దృష్టిపెట్టాం. రాయలసీమలో అరటి, మామిడి వంటి వాటిని పంటలను ప్రోత్సహిస్తున్నాం. అదే సమయంలో డ్రాగన్ ఫ్రూట్, కర్జూరం వంటి పంటలపై ప్రయోగాలు కొనసాగుతున్నాయి. మత్స్య ఉత్పత్తుల్లో దేశంలోనే అగ్రగామిగా ఉన్నాం. డెయిరీ, అరకు కాఫీ, మిర్చి, పసుపు వంటి వ్యవసాయాధార పరిశ్రమల్లో కూడా భారీ పెట్టుబడులను ఆకర్షించాం. రైతు జీవన నాణ్యతను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏపీలో స్టార్టప్ ల ప్రోత్సాహకానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ప్రత్యేక మెంటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నోడ్‌లో ఒక పెద్ద పరిశ్రమకు అనుసంధానంగా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. అవసరమైన చోట మార్కెట్ యాక్సెస్ ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. ఈ చర్యల ద్వారా స్టార్టప్ ఎకో సిస్టమ్ ను నిర్మిస్తున్నాం. ఉక్కు, మెడికల్ డివైస్, ఫార్మా, క్రీడా రంగాల వారీగా ప్రోత్సహించడం, విద్యాసంస్థలను రప్పించచడానికి ప్రత్యేక హబ్ లను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రానికి స్పష్టమైన స్టార్టప్ పాలసీ ఉంది. ఇందుకు ఇంక్యుబేటర్‌గా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తోంది. ఐటీ రంగంలో 35 శాతం గ్లోబల్ టాలెంట్ భారతదేశానిది కాగా, దేశంలో 40శాతం ఐటీ నిపుణులు ఏపీ నుంచే తయారవుతున్నారు. విశాఖపట్నం, అమరావతిలో బిట్స్, విట్, ఎస్‌ఆర్‌ఎం, ఐఐటీ వంటి సంస్థలు వస్తున్నాయి. నైపుణ్యం ప్లాట్ ఫాం ద్వారా మనకు తక్షణమే అవసరమైన నిపుణులు అందుబాటులో ఉంటారు. పరిశ్రమలకు ఏం అవసరమో తెలియజేస్తే వారికి అవసరమైన నిపుణులను తయారు చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## చంద్రబాబు సమర్థ నాయకత్వం వల్లే...

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ

- స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీల వల్లే ఫార్చ్యూన్ 500 కంపెనీల రాక
- వచ్చే నెలలో ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభం
- ఈ నెల 14న గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం
- విశాఖలో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు రండి
- ఏపీలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను తెలుసుకోండి
- దిగ్గజ పారిశ్రామిక వేత్తలకు మంత్రి లోకేష్ ఆహ్వానం
- పెట్టుబడుల సదస్సుకు తరలిరావాలంటూ ముంబయిలో రోడ్ షో




ముంబయి (చైతన్యరథం): విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు సమర్థవంతమైన లీడర్ షిప్ ట్రాక్‌రికార్డ్ వల్లే ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి, అటువంటి నమ్మకమైన నాయకత్వం వల్లే అతితక్కువ సమయంలోనే గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించగలిగామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని కోరుతూ మంత్రి నారా లోకేష్ దేశంలోని ప్రధాన పెట్టుబడిదారులతో ముంబయి తాజ్ ప్యాలెస్ హెూటల్‌లో సోమవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు వరుసగా రెండుసార్లు సీఎంగా పనిచేసినప్పుడు సైబరాబాద్ నిర్మించారు, ఇప్పుడు తెలంగాణా రాష్ట్రానికి అది పవర్ హౌస్‌గా మారిందని తెలిపారు.

విభజిత ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా ఫ్యాక్టరీని రప్పించారు. దీనివల్ల ఆ జిల్లాలో తలసరి ఆదాయం 3 రెట్లు పెరిగింది. రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా రావడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మరొక కారణంగా మంత్రి లోకేష్ తెలిపారు.

### ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో..

స్టార్టప్ రాష్ట్రమైనప్పటికీ ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేయడం వల్ల ఫార్చ్యూన్ 500 కంపెనీలు మా రాష్ట్రం వైపు చూస్తున్నాయి. ఒకసారి ఏపీతో పెట్టుబడిదారులు ఒప్పందం చేసుకున్నాక ఆ ప్రాజెక్టును మాదిగా భావించి అన్నివిధాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నాం. ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్ ప్లాంటే నిదర్శనం. నవంబర్‌లో ఆ ప్రాజెక్టు తొలిదశ పనులు ప్రారంభమవుతున్నాయి. ఒక్క జూమ్ కాల్ సమావేశం ద్వారా వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, ఎలాంటి ఎంఓయూ లేకుండా కేవలం 15నెలల్లో ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించగలిగాం. వన్ గిగావాట్ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఈ నెల 14వ తేదీన ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం. ఇందుకోసం కేంద్రంతో మాట్లాడి డేటా సెంటర్ పాలసీలో కూడా మార్పులు తెచ్చాం. సీఎం చంద్రబాబు చొరవతో విశాఖపట్నానికి శక్తివంతమైన సీ ల్యాండ్ కేబుల్స్ వస్తున్నాయి. ఇవి ముంబయి కంటే రెట్టింపు సామర్థ్యం కలిగి ఉంటాయి. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు 99 పైసలకే ఎకరా చొప్పున భూములు కేటాయించాం. ఇది మా పెట్టుబడుల వ్యూహంలో భాగం కూడా. గత 17నెలల్లో సమర్థవంతమైన పనితీరువల్ల విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు 13పైసలు తగ్గించగలిగామని మంత్రి లోకేష్ తెలిపారు.

### క్లస్టర్ వైజ్ అభివృద్ధిపై దృష్టి

క్లస్టర్ వైజ్ అభివృద్ధిపై దృష్టిసారించి పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. వాణిజ్య విస్తరణలో ఇది కీలకమైన అడుగు. ప్రధాన ప్రాజెక్టులకు సంబంధించిన అనుబంధ యూనిట్లన్నీ వంద కి.మీ.ల లోపు ఉండేలా ప్రోత్సహిస్తున్నాం. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ చేపడుతున్నాం. విడిభాగాల తయారీ యూనిట్లు వర్టికల్ అయితే, నైపుణ్యంతో కూడిన విద్య అందించి వర్క్ ఫోర్స్‌ను సిద్ధం చేసి పరిశ్రమలకు అనుసంధానించడం ద్వారా హారిజంటల్ అభివృద్ధికి కృషిచేస్తున్నాం. కియాకు ఇచ్చిన ప్రోత్సాహకాలు అనుబంధ పరిశ్రమలకు కూడా ఇచ్చి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. 3,500 ఎకరాల్లో ఏరోస్పేస్ సిటీ అభివృద్ధి చేయబోతున్నామని మంత్రి లోకేష్ వివరించారు.

### విభిన్నరంగాల్లో పెట్టుబడులు

ఇతర రాష్ట్రాలను కాదని ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు ఎంపిక చేసుకోవాలో, ఏపీకి ఉన్న బలాలు ఏమిటో మీకు తెలియజేశాం. నవంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరై ఏపీలో పెట్టుబడులపై పూర్తిస్థాయి సమాచారాన్ని తెలుసుకోవచ్చు. బెంగళూరు, గోవా కలగలిసిన నగరమే విశాపట్నం. అక్కడ అరకు వ్యాలీ లాంటి అందమైన ప్రదేశాలు ఉన్నాయి. భారతదేశంలో వ్యూహాత్మక పెట్టుబడులకు కేంద్రంగా మారిన విశాఖ మహానగరం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతోంది.
దేశంలో పొడవైన తీర ప్రాంతం కూడా మాకున్న అనుకూలతల్లో ఒకటి. విభిన్నరంగాల్లో పెట్టుబడులు రప్పించేందుకు కృషిచేస్తున్నాం. అమరావతిలో దేశంలోనే తొలిసారిగా జనవరిలో 158 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్ రాబోతోంది. అన్నివిధాల అనుకూలతలు కలిగిన ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకురండి, మీకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందించడానికి మేం సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఈ రోడ్ షోలో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, ట్రాఫిగురా సీఈవో సచిన్ గుప్తా, సీఐఐ వెస్ట్రన్ రీజియన్ ఛైర్మన్ రిషికుమార్ బాగ్లా, డిప్యూటీ ఛైర్మన్ వీఆర్ అద్వానీ, సీఐఐ ఏపీ ఛైర్మన్ గన్నమని మురళీకృష్ణ, ఏపీ పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా లోకేష్!

ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా నిలిచారు ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్. ఆయనలో కనిపించే నూతన దృక్పథం, అంతర్జాతీయ సంబంధాల నైపుణ్యం, రాష్ట్రాభివృద్ధి పట్ల బాధ్యత, ప్రజాసేవ తపన వల్ల ఆయన గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్ ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందారు. ఏపీని టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్‌లో కొత్త శిఖరాలకు తీసుకెళ్లే మార్గదర్శిగా నిలిచారు. పెట్టుబడులు సాధించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చడం, పారదర్శక పాలనతో సుపరిపాలన అందించడం అనే మూడు అంశాలతో మోడ్రన్ ఆంధ్రప్రదేశ్ ఆర్కిటెక్ట్ లోకేష్ అని కూడా అనవచ్చు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని బలోపేతం చేయడంలో లోకేష్ పాత్ర అత్యంత ప్రాధాన్యమైనది. యువ నాయకుడిగా, సాంకేతిక దృష్టి కలిగిన ఆలోచనలతో ఆయన డిజిటల్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా ప్రపంచ ఐటీ దిగ్గజాల తో చర్చలు జరుపుతున్నారు.. రాజకీయాల్లో నేటి సమస్యలకే కాదు, రేపటి పరిష్కారాలకూ కూడా ఆయన నాయకుడుగా నిలుస్తున్నారు. ఆధునిక ఆలోచన, గ్లోబల్ దృష్టికోణంతో ప్రపంచం ముందు ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను మరింత పెంచారు. ఆయన ప్రయత్నాల వల్ల నేడు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్న రాష్ట్రంగా నిలిచింది. విదేశీ పర్యటనల ద్వారా ఆయన గ్లోబల్ ఫోరమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ అవకాశాలను వివరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఒక నమ్మకాన్ని నెలకొల్పుతున్నారు.

లండన్ పర్యటనలో నారా లోకేష్ తీసుకున్న నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ మ్యాప్‌పై మరింత బలంగా నిలబెట్టాయి. లోకేష్ విదేశీ వేదికలపై మాట్లాడే విధానం, ఆంగ్లంలో చక్కటి కమ్యూనికేషన్, సాంకేతిక అవగాహన, ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు నిస్తున్నాయి. లండన్, సింగపూర్, జపాన్, దుబాయ్, అమెరికా వంటి దేశాల్లోని పరిశ్రమల, పెట్టుబడిదారుల సమాఖ్యలతో చర్చలు జరిపి రాష్ట్రానికి పెట్టుబడుల మార్గం సుగమం చేశారు. లండన్ పర్యటన రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో ఒక కొత్త అధ్యాయం. యూకే ఇండియా బిజినెస్ కౌన్సిల్, గ్రీన్ టెక్ కంపెనీలు, స్టార్టప్ నెట్‌వర్క్స్‌తో సమావేశమై అనేక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. విశాఖలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, అమరావతిలో ఇంటర్నేషనల్ ఇన్నోవేషన్ హబ్, తిరుపతిలో ఎడ్యుకేషన్ క్లస్టర్ స్థాపనకు దారి తీశాయి. ఆయన ఆలోచనల్లో ఒక విశిష్టత ఉంది. లోకేష్‌కి ఉన్న సాంకేతిక అవగాహన ఆయన ను ఇతర రాజకీయ నాయకుల కంటే ప్రత్యేకంగా నిలబెడుతుంది. MIT (Massachusetts Institute of Techno logy)లో విద్యనభ్యసించిన ఆయన టెక్నాలజీని అభివృద్ధికి సాధనంగా మలిచారు.



టెక్ కంపెనీలతో సంబంధాలు, ఇన్నోవేష న్ సెంటర్లు, స్టార్టప్‌లకు ప్రోత్సాహం ఇవన్నీ ఆయన గ్లోబల్ దృక్పథానికి ప్రతీకలుగా చెప్పాలి.

ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ పెట్టుబడుల కోసం లండన్‌లో ఐటీ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన రోడ్‌షో అత్యంత విజయవంతమైంది. విశాఖపట్నంలో 14-15 తేదీలలో జరిగే CII భాగస్వామ్య సదస్సుకు ప్రపంచ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. భారతదేశం – లండన్ ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుంది. విశాఖపట్నంలో జరగనున్న భాగస్వామ్య సదస్సును ప్రపంచ విజయంగా మార్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి CII ఎదురు చూస్తోంది. లండన్ రోడ్‌షో భారతదేశంలో అత్యంత డైనమిక్ పెట్టుబడి గమ్యస్థానాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ స్థానాన్ని బలోపేతం చేసింది. పరిశ్రమల ప్రముఖులతో తన దార్శనికతతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ సూర్యోదయమైన రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో వ్యాపారం చేయడానికి ఉత్తమ ప్రదేశం అన్నారు. కేవలం 16 నెలల్లో మేము రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించామని, 2047 నాటికి ఖాణ 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారే మా ప్రయాణంలో భాగం కావడానికి ఇప్పుడు ప్రపంచ భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. లండన్ రోడ్‌షో కేవలం పెట్టుబడుల గురించి మాత్రమే కాదు, డేటా సెంటర్లు, సెమీకండక్టర్లు, పునరు త్పాదక శక్తి, జులు మరియు AI-నేతృత్వంలోని ఆవిష్కరణల వంటి అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలలో దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించడం గురించి, AI-ఆధారిత ఆవిష్కరణలపై బలమైన దృష్టితో, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను USD 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రభుత్వ దీర్ఘకాలిక రోడ్ మ్యాప్‌ను కూడా మంత్రి వివరించారు. భారతదేశం యొక్క హరిత పారిశ్రామిక విప్లవానికి నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకంగా ఉందని, 100 శాతం పునరుత్పాదక ఇంధన ఆధారిత మౌలిక సదుపాయాలకు మద్దతు ఇచ్చే ఏకైక రాష్ట్రం అన్నారు.

లండన్ రోడ్‌షోలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రోడ్ మ్యాప్‌పై కీలక ప్రసంగం చేశారు ఐటీ మంత్రి నారా లోకేష్. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా, అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాలలో ఒకటిగా పేర్కొన్నారు.

టెక్ మహీంద్రా యూరప్ బిజినెస్ అధ్యక్షుడు, అధిపతి, సీఐఐ ఇండియా యూకే బిజినెస్ ఫోరం సభ్యుడు హర్షుల్ అస్నాని మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిపారు. హిందూజా గ్రూప్, రోల్స్ రాయిస్, అపోలో టైర్స్, ఆర్సెలర్ మిట్టల్, కోవెంట్రీ విశ్వవిద్యాలయం వంటి ప్రముఖ ప్రపంచ కంపెనీలతో మంత్రి ఉన్నత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అధునాతన తయారీ, ఆర్థికం, సాంకేతికత వంటి రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 150 మందికి పైగా సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, ప్రపంచ నాయకులను ఒకచోట చేరా రు. విశిష్ట భాగస్వాములలో ఎరిక్సన్, సైయంట్, ఎవాంటే గ్లోబల్, AI ఓపెన్‌సెక్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, లండన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రపంచ ప్రఖ్యాత విమాన తయారీ సంస్థ ఎయిర్ బస్ పెట్టుబడుల కోసం ఐటీ మంత్రి లోకేష్ ప్రయత్నించారు. ఢిల్లీలో ఆ దిగ్గజ సంస్థ పూర్తిస్థాయి బోర్డు ఉన్నత స్థాయి సమావేశానికి లోకేష్ హాజరై మొదటిసారి భారతదేశానికి వచ్చిన ఎయిర్ బస్ బోర్డుకు స్వాగతం పలికారు. ఎయిర్ బస్ వంటి దిగ్గజ సంస్థలను ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆకర్షించడంలో ముందడుగు వేశారు. ఎయిర్ బస్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించి పెట్టుబడులు పెట్టాలని ప్రోత్సహించారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడులు సాధనే లక్ష్యంగా ముంబైలో పర్యటించి 30వ సీఐఐ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొని విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. వేగవంతమైన అనుమతిచ్చే విధానం, సింగిల్ విండో సౌకర్యం వంటి ప్రోత్సాహక చర్యలను అవలంబించి పెట్టుబడులను ప్రభావ వంతంగా ఆకర్షిస్తున్నారు. 16 నెలల కాలంలో గత ప్రభుత్వాల కంటే ఎక్కువ పెట్టుబడులను రాష్ట్రంలోకి తీసుకువచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగేలా పరిశ్రమల స్థాపనకు గట్టి కృషి చేస్తున్నారు. విదేశీ మార్కెట్లలో.. ముఖ్యంగా లండన్‌లో పెట్టుబడుల కోసం రోడ్ షోలు నిర్వహిం చడం ద్వారా కూడా విదేశీ పెట్టుబడులను ఆకర్షించారు. ఆర్థిక అభివృద్ధి, పరిశ్రమల సంస్కరణ, విదేశీ కంపెనీలతో చర్చలు జరిపి పెట్టుబడులను యథావిధిగా ఆకర్షించే పనుల్లో ఆయన ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మొత్తం 16 నెలల్లో రూ.10.4 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేశారు, సింగపూర్ పర్యటనలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పం దాలు, ఏరోస్పేస్ పరిశ్రమ కోసం ఎయిర్ బస్‌తో కీలక సమావేశాలు, అవగాహనా ఒప్పందాలు, రూ.22 వేల కోట్లు విలువైన పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు ఒప్పందాలు, విశాఖలో హోటళ్ల నిర్మాణం, బీచ్‌శాండ్, మైనింగ్ రంగాలకు అనుమతులు పొందారు. ఏది ఏమైనా లోకేష్‌లో కనిపించే నూతన దృక్పథం, అంతర్జాతీయ సంబంధాల నైపుణ్యం, రాష్ట్రా భివృద్ధి పట్ల బాధ్యత, ప్రజాసేవ తపన వల్ల ఆయన గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్ ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందారు అని చెప్పాలి.

- నీరుకొండ ప్రసాద్

## సీజేఐపై దాడియత్నం..

### మంత్రి లోకేష్ ఖండన

అమరావతి (చైతన్యరథం): భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత సిగ్గుచేటైన విషయంగా అభివర్ణించారు. దీనిని పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. న్యాయవ్యవస్థను బెదిరించే ఇటువంటి యత్నాలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదన్నారు. ఇటువంటి పోకడలపై కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి వాటిని అధిగమించి మనో నిబ్బరంతో రాజ్యాంగ విలువల పరిరక్షణకు సీజేఐ మరింత దృఢంగా పని చేయాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## బోస్టన్‌లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

**- పాల్గొన్న కోడెల శివరాం, ఎన్ఆర్ఐ నేతలు**

**- ఎన్టీఆర్, కోడెల శివప్రసాద్‌కు నివాళులు**

అమెరికా: బోస్టన్ నగరంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్ర మంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం, ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు, గ్రేటర్ బోస్టన్ తెలుగు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్, కోడెల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శివరాం మాట్లాడు తూ తెలుగు వల్లభుడు ఎన్టీఆర్ పార్టీ స్థాపించి మనకు ఒక గుర్తిం పు తీసుకొస్తే..మన ఉనికిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుది. యువతకు స్ఫూరి లోకేష్, మన తర్వాత వచ్చే తరాలు కూడా బాగుండాలనే సంకల్పంతో భావి తరాల భవిష్యత్తు కోసం రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటుకు కృషి చేయడం, ఆర్సెలార్, రిలయన్స్, మిట్టల్, బీపీసీఎల్ రిఫైనరీ, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలను మన రాష్ట్రంలో ఏర్పాటుకు చేస్తున్న కృషి రాబోవు తరాలకు ఒక స్ఫూర్తిదాయకం. రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో అది ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందన్నారు.

పీ4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా చరిత్రలో నిలిచిపోతుందని, ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. పలువురు వక్తలు ప్రసంగిస్తూ కోడెలతో ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోటప్పకొండ గుడిలో దీపం వెలిగినంత కాలం, ఆ గుడిలో గంట మోగినంత కాలం కోడెల పేరు మారు మోగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గొంది శ్రీనివాస్, అనిల్ పొట్లూరి, కృష్ణప్రసాద్, సూర్య, రాఘవ, సురేష్, గోపి, చంద్ర, సతీష్, గౌతమ్ చంద్రు, సునీల్, తారక్, వెంకట్, బోపేష్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్ సభ్యులు పాల్గొన్నారు.





# టమోటా రైతులకు అండగా ఉంటాం

**- వారిని అన్నివిధాలా ఆదుకుంటాం**
**- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి(చైతన్యరథం): వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టమోటా ధరలపై రైతులకు భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తినపుడు, రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఆదివారం రాప్తాడు మార్కెట్‌లో టమోటా ధరలు గరిష్ఠం రూ.18, కనిష్ఠం రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయి. 30-40 మెట్రిక్ టన్నుల సరుకు పత్తికొండ మార్కెట్‌కు వస్తుందని, దసరా సెలవుల కారణంగా 10 టన్నులు అదనంగా చేరినట్లు, రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించ బడినట్లు వివరించారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామని, సోమవారం పత్తికొండ మార్కెట్ నుంచి 10 మెట్రిక్ టన్నులు చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కు, 15 మెట్రిక్ టన్నులు రైతు బజార్లకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ, కర్ణాటక, మహా రాష్ట్రకు సరుకు వర్షాల కారణంగా తగ్గిన నేపథ్యంలో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల టమాటా అమ్మకాలు మందగిం చాయని వివరించారు. ప్రస్తుతం టమాటా రైతులకు మంచి ధర లభిస్తోంది. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

**2027లో మోదీ చేతులమీదుగా జాతికి అంకితం**
**రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్రం స్వాగతించింది**
**పనుల ప్రగతిపై జలశక్తి మంత్రి సంతృప్తి చెందారు**
**గత ప్రభుత్వంలో జరిగిన నిర్లక్ష్యాన్ని వివరించాం**
**జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు**
**ఢిల్లీలో కేంద్ర జలశక్తి సహాయ మంత్రితో సమీక్ష**
**అనంతరం మీడియాతో వివరాల వెల్లడి**





అమరావతి/న్యూఢిల్లీ: పడకేసిన పోలవరం పనులను పట్టా లెక్కించి పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సార థ్యంలోని కూటమి ప్రభుత్వ పనితీరుపై కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలి పారు. ఢిల్లీలో సోమవారం కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్ ఆధ్వ ర్యంలో జరిగిన పోలవరం పనులపై సమీక్ష అనంతరం వివరాల ను మీడియాకు వివరించారు. 2019-24 మధ్య జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరానికి జరిగిన నష్టాన్ని, విధ్వంసాన్ని, 2024లో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను పరుగు లు పెట్టిస్తున్న తీరును సమీక్షలో వివరించినట్లు చెప్పారు. కాల వ్యవధి లక్ష్యాన్ని నిర్ణయించుకుని 2027 డిసెంబర్ కల్లా.. వీలైతే పుష్కరాలకు ముందు అంటే అదే ఏడాది జూన్ లోనే పోలవరం పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయా లనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పాటిల్ స్వాగతించినట్లు చెప్పారు. ఏపీకి జీవనాడి, జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి తమ వంతు పూర్తి సహకారం అంది స్తామని హామీ ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఇందుకు ఆయనకు, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలో నూ ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటం వల్ల పోలవరం పూర్తి కావడం, పోలవరం నీటితో రాష్ట్రం సస్యశ్యామలం కావడం ఖాయమన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021లోనే పోలవరం పూర్తయ్యేదని చెప్పారు. 72 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల, రివర్స్ పాలనతో నీరుగార్చడం వల్ల ప్రాజెక్టుకు అపార నష్టం జరిగిందని మంత్రి ఆవేదన చెందారు. ప్రాజెక్ట్‌కు జరిగిన నష్టంతో పాటు ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్నదాతలకు రావలసిన 50వేల కోట్ల ఆదాయం నష్టపోయినట్లు తెలిపారు.

**పనులను చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు**

పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 23.5 లక్షల ఎకరాల ఆయక ట్టుకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28.5 లక్షలు మందికి తాగునీరు అందుతుందన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. పోలవరంతో రాష్ట్రం దశ దిశ మారిపోవడం ఖాయమన్నారు. ఈ ఆశయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయం పర్యవేక్షణలో ప్రతి 15 రోజులకు సమీక్ష చేస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా అత్యంత కీలకమైన డయాఫ్రమ్ వాల్ 1398 మీటర్లకుగాను ఇప్పటికి 686 మీటర్లు అంటే 56% పూర్తయినట్లు చెప్పారు. ప్రస్తుత వర్షా కాలంలో రోజుకి 5 లక్షలు పైగా క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తున్నా పనులు ఆపలేదన్నారు. అదే జగన్ ఐదేళ్ల హయాంలో ఎగువ, దిగువ కాపర్ డ్యాముల మధ్య వరద నీరు రిజర్వాయర్ ను తలపించేదన్నారు. ఇలా జరగకుండా బట్రస్ డ్యామ్ నిర్మించి సిపేజీని అరికట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టుకి నాటి జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని, దశల వారీగా జరిగిన విధ్వంసాన్ని మంత్రి కళ్లకు కట్టినట్లు వివరించారు. వారి బాధ్యతా రాహిత్యాన్ని ఎండగట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 2014-19 మధ్యకాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు పెట్టిన రూ.3750 కోట్లు, జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రీయింబర్స్ మెంట్‌గా వస్తే ఆ నిధులను దారి మళ్లించేసినట్లు వివరించారు.

**ప్రాజెక్టుకు నిధుల సమస్య లేదు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టు కు రూ.12157 కోట్లు కేంద్రం మంజూరు చేయగా ఇప్పటికే రూ.5052 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. చేసిన పనులు తాలూకు వివరాలు ఎప్పటికప్పుడు కేంద్రానికి సమర్పిస్తే, దశల వారీగా నిధులు కేంద్రం మంజూరు చేస్తుందని.. అందువల్ల నిధు ల సమస్య లేనే లేదని మంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ ఫేజ్ -1కి సంబంధించి (అంటే 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిలబెట్టే వరకు) నిర్వాసితులు ఎవరైతే ఉన్నారో వారందరికీ నష్ట పరిహారం, కాలనీల నిర్మాణం, వసతులు సమకూర్చడం వంటి అన్ని పనులు 2026 మే నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టు కున్నట్లు మంత్రి చెప్పారు. మొదటి ఫేజ్‌లో 20946 మంది నిర్వాసితులు ఉన్నట్లు చెప్పారు. వీరందరికీ 75 కాలనీలు నిర్మిం చాల్సి ఉండగా ఇప్పటికి 26 పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 49 ప్రోగ్రెస్‌లో ఉన్నాయన్నారు. బ్యాలెన్స్ పనులకు, ఇతర సదుపాయా లు సమకూర్చడానికి రూ.900 కోట్లు కేటాయించి టెండర్లు పిలిచామన్నారు. ఫేజ్- 2కి సంబంధించి నిర్వాసితులకు 2027 మార్చి కల్లా కాలనీలు నిర్మించి, సదుపాయాలు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

**జగన్‌కు, చంద్రబాబుకు తేడా గమనించాలి**

పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని చేతులెత్తేసిన నాటి ముఖ్యమంత్రి జగన్‌కు.. గడువు చెప్పి మరీ పనులను పరు గులు పెట్టిస్తున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు దక్షతకు తేడా గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మొదటి ఫేజ్‌లో 41.15 మీటర్లు కాంటూరుకి సంబంధించి 38,060 కుటుంబాలను గుర్తించామన్నారు. ఇందులో మొదటి విడతలో 20,946, తరువా త రాడార్ సర్వే ద్వారా మరో 17,174 కుటుంబాలకు 75 కాలనీ లు అవసరమైతే, నాడు చంద్రబాబు హయాంలోనే 26 కాలనీలు పూర్తి చేశాం. 49 కాలనీలో పురోగతిలో ఉన్నాయని వివరించారు. 2019-24 జగన్ పాలనలో ఒక్క కాలనీలో ఒక్క నిర్వాసితుడి ఇంటికి అరబస్తా సిమెంట్, మౌలిక వసతుల కోసం ఒక్క రూపా యి గానీ ఖర్చు పెట్టలేదని విమర్శించారు. నాడు చంద్రబాబు ప్రభుత్వంలో నిర్మించిన కాలనీలు తప్ప ఒక్క నిర్వాసితుడి ఇంటిని కూడా పూర్తి చేయలేదని తెలిపారు.

**మెడికల్ కాలేజీలపై తప్పుడు ప్రచారం**

# దుష్ప్రచారమే వైసీపీ అజెండా

**- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్**

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ నేతలు మెడికల్ కాలేజీల అంశంపై వాస్తవాలను వక్రీకరించి అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మం డిపడ్డారు. చెవులు ఉన్నా వినలేని, కళ్లున్నా కనబడని పరిస్థితిలో వైసీపీ నేతలు ఉన్నారన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యా లయంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ గత ఐదేళ్లు పునాదులకే పరిమితమైన వైసీపీ ప్రభుత్వం, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తోంది. వైసీపీ నేతలు 17 మెడికల్ కాలేజీలు నడుస్తున్నాయంటున్నారు. కానీ ఎక్కడ నడుస్తున్నాయో ప్రజలకు చూపించలేకపోతున్నారు.. అందులో ఎన్ని కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతులు వచ్చాయి? పాడేరు కాలేజీ నిర్మాణం ఎంతమేరకు పూర్తయింది? ఎంత ఖర్చు పెట్టారు? ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా పేపర్ ప్రచా రంతో కాలం గడిపారు.. పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదు.. ఇది ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం , ప్రైవేట్ రంగం కలసి అభివృద్ధికి పనిచేసే విధానం. కానీ వైసీపీ నేతలు ప్రజల్లో భయం రేపేలా అబద్ధాలు చెబుతున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎఫిషియెన్సీ పెంచి, వనరులు పెంచి మెరుగైన వైద్య విద్య అందించాలన్న కూటమి సంకల్పాన్ని అడ్డుకోవడమే వైసీపీ ఉద్దేశం. ఆరోగ్యశ్రీ బకాయిలు వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టారు.. ఆస్పత్రులు మూతపడే పరిస్థితి వైసీపీ పాలనలో ఏర్పడింది. ప్రైవేటీకరణ అంటూ అబద్ధాలు ఆడే ముందు... 107,108,133 జీవోల ద్వారా కన్వీనర్ కోటాలోని 50 శాతం సీట్లను ప్రైవేటు చేతుల్లోకి వదిలింది మీరు కాదా? టీడీపీ హయాంలో నిమ్స్, ఎయిమ్స్, బర్డ్, అరవింద్, బసవ తారకం వంటి ప్రసిద్ధ ఆసుపత్రులు వచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చంద్రబాబు చేసిన కృషిని రాష్ట్రం మరచిపోలేదు. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చి రాజకీయ లాభం పొందాలన్న దురుద్దేశంతో వైసీపీ పనిచేసింది. కూటమి ప్రభుత్వం మాత్రం పీపీపీ మోడల్ ద్వారా 1750 కొత్త మెడికల్ సీట్లు త్వరలో సిద్ధం చేస్తోంది. ఇది ప్రజలకు నిజమైన సేవ, భవిష్యత్ తరాలకు బలమైన ఆరోగ్య పునాది. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కూడా వైసీపీ మాటలు ఒకలా, పనులు మరోలా. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన వ్యక్తి జగన్. కరోనా సమ యంలో సరైన వైద్యం అందించలేక వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. జగన్ పాలన అంటే అబద్ధాల రాజ్యం, అవినీతి పరిపాలన, ప్రజల ద్రోహం. వైద్యరంగానికి, విద్యారంగానికి కొత్త జీవం పోసే పాలన కూటమి



ప్రభుత్వానిది.. ప్రజల జీవితాలను మెరుగుపరుచే దిశలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# స్వచ్ఛాంధ్ర మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలి

- స్వచ్ఛతకు రోల్‌మోడల్‌గా ఏపీని తీర్చిదిద్దాలి
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర పురస్కారాల ప్రదానం




మచిలీపట్నం(చైతన్యరథం): ప్రతిఒక్కరూ స్వచ్ఛతను బాధ్యతగా పాటిస్తూ స్వచ్ఛ ఆంధ్ర సాధన దిశగా జరుగుతున్న మహా యజ్ఞంలో భాగస్వాములు కావాలని కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాల ప్రదాన ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని చల్లపల్లి గ్రామాన్ని గత 11 సంవత్సరాలుగా పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తున్న డాక్టర్లు బిఆర్కే ప్రసాదు, పద్మావతి అభినందనీయులన్నారు. చల్లపల్లి లో ఏ వివాహ వేడుక జరిగినా ప్లాస్టిక్ లేకుండా నిర్వహించడంలో వారు చూపుతున్న చొరవ చాలా గొప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 69 రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఆంధ్ర బహుమతులలో జిల్లాకు 4 బహుమతులు రావడం, జిల్లా స్థాయిలో 44 బహుమ తులు రావడం జిల్లాకే గర్వకారణమన్నారు. చల్లపల్లిలో డాక్టర్లు బిఆర్కే ప్రసాద్, వారి సతీమణి పద్మావతి స్వచ్ఛతకు రోల్ మోడ ల్‌గా నిలిచారన్నారు. ఒకరోజు కాదు 11 సంవత్సరాల పాటు చల్లపల్లి గ్రామాన్ని స్వచ్ఛంగా సుందరంగా తీర్చిదిద్దడంలో వారు చూపిస్తున్న చొరవ కృషిని అభినందించారు. అనంతరం స్వచ్ఛత కోసం పాటుపడిన ప్రభుత్వం వారిని అభినందిస్తూ శాలువల ప్రశంసా పత్రాలు జ్ఞాపికలతో మంత్రి, జిల్లా కలెక్టర్, ఆర్టీసీ చైర్మన్ ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ఆర్టీసీ చైర్మన్ స్వచ్ఛంద కార్పొరేష న్ డైరెక్టర్ అవార్డు గ్రహీతలతో కలిసి గ్రూప్ ఫొటో తీసుకు న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప మునిసిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహర్‌రావు, నజీర్, మెప్మా పీడీ సాయిబాబు, డీఆర్ డీఏ పీడీ హరిహరనాథ్, డీసీపీ జీఎం వెంకటరావు, డీపీటీవో వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం అధికారి రామ్‌లక్ష్మణ్, ఐసీడీఎస్ పీడీ ఎంఎన్ రాణి పాల్గొన్నారు.

# ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి సహకరించండి

*కేంద్ర సహాయమంత్రిని కలిసిన మంత్రి సవిత*



*విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ గురుకుల పాఠశాలల(ఎంజేపీ స్కూళ్లు) అభివృద్ధికి సహకరం చాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కోరారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవా లేను విజయవాడలోని ఓ హోటల్లో సవిత సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. బీసీలకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి రూ.66 కోట్లు మంజూరు చేయాలని కోరారు. స్వయం ఉపాధి కోసం డి.ఎన్.టి కులాల లబ్ధిదారులు 3,700లకు పైగా దరఖాస్తులు చేసుకున్నారని, వాటికి కూడా పరిష్కారం చూపాలని కోరారు. ఈ రెండింటితో పాటు పలు వినతులను కేంద్రమంత్రికి అందజేశారు. వాటిపై అథవాలే సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. మంత్రి సవిత వెంట రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఉన్నారు.*

# అబద్ధాల పుట్ట భూమన

**ఆయన బతుకు నిత్యం విషప్రచారమే - భూకబ్జాలు, అవినీతిపై విచారణ జరుగుతోంది**

**- బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్**



మంగళగిరి(చైతన్యరథం): ప్రభుత్వంపై నిత్యం విషప్రచారం చేస్తున్న టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్ ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ అబద్ధాలు పునాదిగా, అసత్యాలే ఎజెండాగా నడిచే పార్టీ.. వారికి నిజాలు చెప్పే అలవాటు లేదని విమ ర్శించారు. వీరు తిరుమలలో వెంకన్న స్వామి లేడనో, లక్ష్మణుడు సీతమ్మకు గీత గీయలేదనో, అహల్య రాయిగా మారలేదనో కూడా చెప్పగలరని.. ఇదే వైసీపీ సిద్ధాంతమని దుయ్యబట్టారు. భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారానికి వెనకాడని వ్యక్తి అని ఆయన గతాన్ని గుర్తు చేశారు. భూమన స్వంత డబ్బులు లేకుండా ఒక పార్ట్‌నర్‌తో కలిసి జిరాక్స్ మిషన్‌తో జీవితాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. భూమన భూకబ్జాలు, అవినీతి అక్రమాలతో కోట్లకు పడగెత్తారన్నారు. స్వర్ణముఖి నదిలో 11 ఎకరాలు కబ్జాపై విచారణ జరుగుతోందని తెలిపారు. కపిల తీర్థం ఎదురుగా ఉన్న జ్ఞాన మందిరం భవనాన్ని కూడా కబ్జా చేసి తన పీఏ పేరు మీద అద్దెకు తీసుకుని హోటల్ నడుపుతున్నారని.. దీనిపైనా విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. అన్నమయ్య సెంటర్‌లో కూడా కబ్జా చేశారని ఆరోపించారు. తిరుపతిలో ఉన్న గోవిందరాజు స్వామి, కోదండ స్వామి సత్రాల్లోని 450 గదులను కూలగొట్టి డబ్బులు మళ్లించారని, అలాగే ?600 కోట్ల టెండర్లలో కూడా అవినీతి జరిగిందన్నారు. టీడీఆర్ బాండ్లలో కూడా భూమన అవినీతికి పాల్పడ్డారని, దానిపై కూడా విచారణ నడుస్తోందని పేర్కొన్నారు. భూమన అవినీతి బాగోతాలు పాము పుట్టలాగా ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. బీ.ఆర్.నాయుడు టీవీ5, ఫార్మా కంపెనీల ద్వారా వేల మందికి ఉపాధి కల్పిస్తే... భూమన వేల మంది భూములను దోచేసిన ఘనత సాధించారని అన్నారు. నాయుడు నియామకమై సంవత్సరం అయినా ఒక్క చిన్న అవినీతి మరక కూడా లేదని ప్రశంసించారు. భూమనకు హిందూ ఆచారాలు, సంప్రదాయాల గురించి మాట్లాడే అర్హత లేదు. గతంలో కరుణాకర్ రాడికల్ స్టూడెంట్ లీడర్‌గా ఉన్నప్పుడు దేవుడి విగ్రహాలను ఉద్దేశిస్తూ "ఇది నల్లరాయి" రాయితో కొడితే తప్పేంటి? అని మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. పరి వట్టం వివాదంపై కరుణాకర్ విమర్శలను ఖండిస్తూ టీటీడీ ఆచారాలను వివరించారు. ఈవో, జేఈఓ వంటి 'సర్కార్' ఉన్నతాధికారుల కుటుంబంలో ఎవరైనా చనిపోతే మైలు అయిన తర్వాత పరివట్టం కట్టడం సంప్రదాయం అన్నారు. బీ.ఆర్.నాయుడు కేవలం శాలువా మాత్రమే కప్పారని, అది ఆచారానికి విరుద్ధం కాదని తెలిపారు. భూమన అధికారంలో ఉన్నప్పుడు ధర్మారెడ్డి కొడుకు చనిపోయినప్పుడు తానే దగ్గరుండి పరివట్టం కట్టించారు. ఇప్పుడు అదే ఆచారాన్ని విమర్శించడం గురిగింజ సామెతలా ఉందని ఎద్దేవా చేశారు. మఠాధి,పతులు, పీఠాధిపతులు, చివరికి స్వామి వారి ఉత్సవాల్లోని ఏనుగు చనిపోయినా కూడా ఆచారం ప్రకారం పరివట్టం కడతారని ఆచారాన్ని వివరించారు. వెంకటేశ్వర ఎంప్లాయిస్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్‌గా విరసంలో పనిచేసిన తన సోదరుడు సుబ్రహ్మణ్యంరెడ్డిని నియమించారు.బర్డ్ డైరెక్టర్‌గా రెడ్డప్పరెడ్డిని, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రత్యేక అధికారిగా జయచంద్రారెడ్డిని అన్యాయంగా నియమించారని ప్రశ్నించారు. గుడిలో పూజారులు మాత్రమే పాల్గొనే ఏకాంత సేవలోకి బయటి వ్యక్తులను తీసుకెళ్లిన ఘనత కూడా భూమనదేనని ఆరోపించారు. భూమన హిందూ సాంప్రదాయాలపై, టీటీడీపై మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, లేదంటే ప్రజలు జ్ఞానం లేని వ్యక్తిగా భావిస్తారని హెచ్చరించారు.

# కల్తీ మద్యానికి మూలవిరాట్ జగనే!

ఐదేళ్ల వైసీపీ పాలనలో కల్తీ మద్యం తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు, లక్షలాది మంది ఆరోగ్యం దెబ్బతింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం.. పేదలు కల్తీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఎక్సైజ్ శాఖ, పోలీసు అధికారులు అన్నమయ్య జిల్లా ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ ముఠాను పట్టుకొని 13 మందిని అరెస్ట్ చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కూటమి ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో, కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి టీడీపీ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, టీడీపీ నాయకుడు కట్టా సురేంద్రను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇది కల్తీ మద్యంపై కూటమి ప్రభుత్వం, పార్టీ నిబద్ధతకు నిదర్శనం. కల్తీ మద్యంపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది.

అయితే సాక్షి పత్రిక, సోషల్ మీడియాలో కల్తీ మద్యాన్ని తానే కనిపెట్టినట్లు జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎవరైనా తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి, టీడీపీకి అంటగట్టేలా వాస్తవాలను వక్రీకరిస్తూ జగన్ కుట్రపూరిత నాటకం ఆడుతున్నారు. గతంలో విజయవాడలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సంబంధీకుల బార్‌లో కల్తీ మద్యం తాగి ఆరుగురు మరణించినప్పుడు జగన్ ఎందుకు ఆయనను పార్టీనుండి సస్పెండ్ చేయలేదు? కల్తీ మద్యం కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు? ఎందుకంటే వారంతా కల్తీ మద్యం మాఫియాలో జగన్ రెడ్డి భాగస్వాములు కాబట్టి.

జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికాలోని ప్రముఖ ల్యాబ్‌లు నిర్ధారించినప్పటికీ, జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకంటే కల్తీ మద్యం మాఫియాలో ఆయన కూడా భాగస్వామి కాబట్టి. జగన్ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా తాగి 27 మంది పేదలు మరణిస్తే, చర్యలు తీసుకోకుండా, అసెంబ్లీ సాక్షిగా నెలకు 60-70 మంది చనిపోవడం సాధారణమని, ఇవి సాధారణ మరణాలని మాట్లాడిన వ్యక్తి జగన్ ఇప్పుడు కల్తీ మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. జగన్ హయాంలో మద్యం ధరలు అడ్డగోలుగా పెంచడం వల్ల శానిటైజర్‌కు అలవాటు పడిన పేదలు 48 మంది మరణించారు. కల్తీ మద్యంతో సంపాదించిన డబ్బుతో వైసీపీ నాయకులు సునీల్ రెడ్డి, చెవిరెడ్డి, ద్వారంపూడి, భాస్కర్ రెడ్డి ఆఫ్రికాలో వ్యాపారాలు చేశారు. మీ ఆఫ్రికా నేరాల్ని చంద్రబాబుకు అంటగట్టి సాక్షిలో బ్యానర్ ఐటమ్‌గా రాస్తే నమ్మడానికి ఆంధ్రులు అమాయకులు కాదు.

జగన్ ఐదేళ్ల పాలనలో విషపూరిత మద్యం తయారు చేసి రూ.3500 కోట్లు కొల్లగొట్టారు. ఈ మద్యం వల్ల నరాల వ్యాధులు, కిడ్నీ, కాలేయ వ్యాధులతో 30,000 మంది పేదలు మరణించారు, 35 లక్షల మంది ఆరోగ్యం దెబ్బతింది. జగన్ పాలనలో 40 లక్షల బెల్ట్ షాపులు నడిచాయి. మద్యం అక్రమ సరఫరాను అడ్డుకునేందుకు గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వంలో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ పట్టుబడిన షాపులకు కేవలం రూ.1 లక్ష జరిమానా మాత్రమే విధించేవారు. కూటమి ప్రభుత్వంలో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ పట్టుబడితే రూ.5 లక్షలు జరిమానా విధిస్తున్నారు. తప్పు చేస్తే ఎంతటి వారికైనా వదిలే ప్రసక్తే లేదు అనే విధంగా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు.

**- మంగినపల్లి ఎలీషాబాబు**
**అనలిస్ట్**

చైతన్యరథం

రాష్ట్ర పండుగగా

# వాల్మీకి జయంతి

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- కర్నూలులో రాష్ట్రస్థాయిలో వేడుకలు
- తరలిరానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు



అమరావతి (చైతన్యరథం): మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది నుంచి మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా రాష్ట్ర పండుగగా నిర్వహిం చాలని నిర్ణయిస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింద న్నారు. అక్టోబర్ ఏడో తేదీన మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయంతిని నిర్వహించనున్నామన్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంత్యో త్సవాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమా నికి మంత్రి టీజీ భరత్ సహా పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని యువ గళం పాదయాత్రలో మంత్రి లోకేశ్‌కు అప్పట్లో భారీ సంఖ్యలో వినతులు అందాయన్నారు. ఈ నేపథ్యం లో బీసీల ఆత్మగౌరవానికి ప్రాముఖ్యత నిస్తూ.. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు.

## విశాఖలో రక్త సేకరణపై జాతీయ సదస్సు

- నేటి నుంచి రెండురోజులు నిర్వహణ
- ప్రారంభించనున్న వైద్య మంత్రి సత్యకుమార్



అమరావతి (చైతన్యరథం): ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రక్త మార్పిడి సేవల విభాగం ఆధ్వర్యంలో విశాఖపట్నంలో 'రక్త సేకరణ-సద్వినియోగం' అనే అంశంపై మంగళవారం నుంచి రెండురోజులపాటు నిర్వహించే జాతీయ స్థాయి సదస్సును మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభిస్తారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, కేంద్ర ప్రభుత్వ హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ సునీతాశర్మ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మేఘా ప్రవీణ్ ఖోబ్రాగడే, నేషనల్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ కౌన్సిల్ డైరెక్టర్ క్రిషన్ కుమార్, డబ్ల్యూహెచ్‌వో ఇండియా కంట్రీ ఆఫీస్ నుంచి మాథుర్ గుప్తా, ఏపీ శాక్స్ పీడీ డాక్టర్ కె.నీలకంఠారెడ్డి పాల్గొంటారు.

***సదస్సు లక్ష్యాలు***

ఎంతో విలువైన రక్తాన్ని అవసరమయ్యే సమయంలో వినియోగించడం, రక్తం మరియు రక్తం ఉత్పత్తుల వినియోగంలో సురక్షిత విధానాల్ని అవలంబించడం, రక్త సేకరణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, శిక్షణా కార్యక్రమాల ద్వారా రక్త మార్పిడి సేవల నాణ్యతను పెంచడం, నూటికి నూరు శాతం స్వచ్ఛంద రక్తదానాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా యువత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి కీలకాంశాలపై నిపుణులు మాట్లాడతారు.

***రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు***

రాష్ట్ర రక్త మార్పిడి మండలిని బలోపేతం చేయడం, రక్తదానంపై ప్రతి జిల్లాలో శిబిరాల్ని నిర్వహించి యువతకు ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పించి రక్తదానం చేసేందుకు ముందుకొచ్చేలా వారిని చైతన్యపర్చడం, స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఆధునిక పరీక్షా పరికరాల్ని సమకూర్చుకోవడం, శీతలీకరణ సౌకర్యాలతో రక్త కేంద్రాల్ని అప్‌గ్రేడ్ చేయడం, రక్తదానంపై ముఖ్యంగా మహిళల్లో అపోహలను తొలగించడం వంటి చర్యల్ని చేపట్టే దిశగా ఏపీశాక్స్ ప్రణాళికను రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా బ్లడ్ బ్యాంకులను బలోపేతం చేసిన ఏపీ శాక్స్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సురక్షితమైన రక్తాన్ని సరఫరా చేసేందుకు కృషి చేస్తోంది.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ నిధులివ్వండి

- విదేశీ విద్యకు కేంద్ర సబ్సిడీ విడుదల చేయండి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- కేంద్ర సహాయ మంత్రి అథవాలేకు వినతి



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రానికి రావాల్సిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం విజయవాడ వివంత హోటల్‌లో సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలేని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మంత్రి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు అభివృద్ధి, సంక్షేమ అంశాలపై చర్చిం చారు. రాష్ట్రానికి రావలసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ నిధులు రూ.34 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి కేంద్రం 50 శాతం సబ్సిడీ నిధులు ఇవ్వాలని మంత్రి స్వామి కోరారు. రాష్ట్రంలో ఎస్సి విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించామని మంత్రి స్వామి కేంద్ర మంత్రికి వివరించారు. నెల రోజుల్లో అట్రాసిటీ పెండింగ్ నిధులు విడుదల చేస్తామని కేంద్ర మంత్రి చెప్పారని, అన్ని అంశాలకు ఆయన సానుకూలత తెలిపినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీకి అన్ని విధాల సహకరిస్తున్న ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# సైన్స్ అండ్ టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు

విజయవాడ(చైతన్యరథం): పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. భవానీపురంలోని హరిత బెరంపార్క్‌లో సోమవారం రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్‌గా మందలపు రవికుమార్‌తో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్‌గా రవికుమార్ ఎంపికను సమర్థిస్తూ చంద్రబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీలకు వినియోగిస్తూ.. అదే విధంగా సామాన్య ప్రజలకు చేరవేసి ఆ శాఖల అభివృద్ధిలో, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలలో భాగస్వాములు కావాలని చైర్మన్‌కు సూచించారు. క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టుకున్న మొట్టమొదటి వ్యక్తి సీఎం చంద్రబాబు. అలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సామాన్యుడి జీవితంలో మార్పు తెచ్చేందుకు విద్యావంతుడైన రవిని నియమించడం ముదావహమన్నారు. పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలకు సైన్స్ అండ్ టెక్నాలజీ కూడా జోడైతే మరిన్ని విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకురాగలమని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. ఈ సదవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలని రవికి సూచించారు. కూటమి సమన్వయ కమిటీ సమావేశాల్లో పరిచయమైన ఎన్ఆర్ఐ మందలపు రవికుమార్ సమన్వయకర్తగా అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబును జైల్లో పెట్టిన సందర్భంలో ఉభయ గోదావరి జిల్లాల సమన్వయకర్తగా రవికుమార్ వ్యవహరించిన తీరును కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ఎన్ఆర్ఐల పాత్ర ప్రశంసనీయమన్నారు.



సీఎంకు చంద్రబాబుకు కృతజ్ఞతలు

సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ మందలపు రవికుమార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు కల్పించిన అవకాశంతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల సమన్వయకర్తగా పనిచేశా. తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్‌గా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి), గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జునరావు, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, భవన నిర్మాణ, కార్మిక సంఘం అధ్యక్షులు, తాడేపల్లిగూడెం టీడీపీ ఇన్‌చార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి), ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజు, పశ్చిమగోదావరి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ముళ్లపూడి బాపిరాజు, ఎన్ఆర్ఐ కో ఆర్డినేటర్ కోమటి జయరామ్, నాగరాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యానికి మూల విరాట్ జగనే...

# వైసీపీ హయాంలో ఘటనలపై చర్చకు సిద్ధమా?

- జైలుపాలైన వారిని ఎందుకు సస్పెన్షన్ చేయలేదు?
- చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ హయాంలో కల్తీ మద్యం మాఫియాకు మూల విరాట్‌గా జగన్ రూ.3500 కోట్లు కొల్ల గొట్టారని చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తా రు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కల్తీ మద్యం సరఫరా చేసి జైలు పాలైన వైసీపీ నేతలను జగన్‌రెడ్డి ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. జగన్ మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టే కదా? జగన్ నేడు ప్రభు త్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యం పై కఠిన చర్యలు తీసుకుంది చంద్రబాబునాయుడు కాదా? తప్పు చేస్తే ఎంతటి వారికైనా వదిలే ప్రసక్తే లేదు.. వైసీపీ కోవర్టులు ఎన్నికలు ముందు పార్టీలో చేరారు.. గతంలో విజయవాడలో మల్లాది విష్ణు బార్‌లో ఆరుగురు కల్తీ మద్యం తాగి ప్రాణాలు కోల్పోతే ఎందుకు చర్యలు తీసుకోలేదు? అని ప్రశ్నించారు. జంగారెడ్డి గూడెంలో 27 మంది కల్తీ మద్యం తాగి ప్రాణాలు కోల్పోతే అసెంబ్లీ సాక్షిగా జగన్ ఏమి మాట్లాడారో గుర్తు లేదా? జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతో పాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్‌లు నిర్ధారించాయి. అయినా జగన్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదు? మీరు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టి..? మద్యంపై వచ్చే 15 ఏళ్ల ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చారు.. కల్తీ మద్యం ద్వారా వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించిన మీరు ఈ రోజు లిక్కర్ స్కాం గురించి మాట్లాడుతారా..? జగన్ హయాం లో జరిగిన లిక్కర్ స్కాం గురించి మాట్లాడే దమ్ము, ధైర్యం జగన్ రెడ్డికి ఉందా.? అని ప్రశ్నించారు. కల్తీ మద్యంపై పారదర్శకత తో ప్రభుత్వం వ్యవహరిస్తుంది. చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్ సూపర్ హిట్‌గా సక్సెస్ అయింది. అన్నదాత సుఖీభవ, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండరు, తల్లికి వందనం, మెగా



డీఎస్సీలో లోకేష్ గారి అధ్వర్యంలో సక్సెస్ అయింది.. జగన్ రెడ్డి సొంత కుటుంబ సభ్యులే కల్తీ మద్యం కుంభకోణంలో ఉన్నారు..వైసీపీ హయాంలో కల్తీ మద్యం తయారు చేసినట్లు ఈ ప్రభుత్వంలో చేస్తుంటే కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసు కుంటుంది. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసిన వైసీపీ ఈ జన్మలో అధికారంలోకి రాదు..వైసీపీ పార్టీని ప్రజలు 2024 ఎన్నికల్లోనే బంగాళాఖాతంలో కలిపారని పేర్కొన్నారు.

# భూ ఆక్రమణలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

## వైసీపీ నేత దౌర్జన్యాలు.. స్థలాల కబ్జా - ఆన్‌లైన్‌లో ఆక్రమ రిజిస్ట్రేషన్





మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమానికి సోమవారం అర్జీదారులు సమస్యలపై తరలివచ్చారు. వైఎస్‌ఆర్ కడప జిల్లా బ్రహ్మం గారిమఠం మండలం సోమిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వెంకట రాధ సమస్యను వివరిస్తూ గతంలో ప్రభుత్వ తమకు భూమి మంజూరు చేసింది. ఆ భూమిలో సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. తమ గ్రామంలో కొంతమంది తమ భూమిని ఆక్రమించి కోర్టులో వేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆన్‌లైన్ లో తమ పేరు తొలగించి భూమి వద్దకు తమను రాకుండా అడ్డుకున్నారు. కోర్టు పరిధిలో ఉంది.. తమ భూమిని సాగు చేయకూడదని రెవెన్యూ అధికారులతో చెప్పింది.. ఇప్పుడు వారు ఆ భూమిని సాగు చేసేందుకు సేద్యం చేస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులతో భూమి కొలతలు వేయిస్తున్నారు. ఆక్రమణదారులకు ఎలాంటి పత్రాలకు లేకున్న అధికారులు వారికి సహకరి స్తున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమిని తమకు పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని నేతలు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఏపీ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

### స్థలాల ఆక్రమణపై చర్యలు తీసుకోండి

బాపట్ల జిల్లా మార్టూరు మండలం దేగలమూడి గ్రామానికి చెందిన సాంబయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో 2020లో గత ప్రభుత్వ హయాంలో పేదలకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం లేఅవుట్ వేయగా, ఆ లేఅవుట్ స్థలాలను వైసీపీ నాయకుడు జంపని వీరయ్య అక్రమంగా కబ్జా చేసి తన కోడలిపేరిట ఇల్లు మంజూరు చేయించుకొని నిర్మాణం చేపట్టాడు. అంతేకాకుండా లేఅవుట్‌కు కేటాయించిన ప్రభుత్వ మోటారు పంపును తన ఇంటి అవసరాలకు వాడుకుంటూ, లబ్ధిదారుల కోసం కేటాయించిన మెటీరియల్‌ను బలవంతంగా లాక్కొని తన ఇంటి నిర్మాణానికి ఉపయోగించాడు. దీని వల్ల నిజమైన లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోలేకపోయారు. కొంత మందికి డబ్బు చూపించి వారి స్థలాలను బలవంతంగా లాక్కోవ డమే కాకుండా.. స్థల ధృవీకరణ పత్రాలపై వైట్నర్ రాసి వేరే పేర్లు రాసి ఖాళీ స్థలాలను అమ్మడం వంటి అక్రమాలు చేశాడు. వారిపై చర్యలు తీసుకుని అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరాడు.

### భూమిని వైసీపీ కార్యకర్తలకు ఎక్కించారు

కర్నూలు జిల్లా కోడుమూరు మండలం వర్కూర్ గ్రామానికి చెందిన హనుమంత్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమకు 4 ఎకరాల 9 సెంట్ల భూమి ఉంది. వైసీపీ ప్రభుత్వంలో సర్వే నెం.91-3లో ఎకరం భూమిని వైసీపీ కార్యకర్తలకు ఆన్‌లైన్‌లో ఎక్కించారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమి అక్రమ రిజిస్ట్రేషన్

కర్నూలు జిల్లా నందవరం మండలం టీ.సోమలగూడూరు గ్రామానికి చెందిన నాగేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో టీ.తిమ్మప్ప, టీ.రాముడు, గోఖరి అనే వారు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తిమ్మప్ప అనే వ్యక్తి ఏరోజు వ్యవసాయం చేయలేదు. కానీ తమ తాత పెద్ద కుమారుడు అయినందు ఆయన భార్య టీ.నరసమ్మ గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఇతరు ల పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారు. వారిపై చర్యలు తీసుకుని అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాల్సిందిగా కోరాడు.

### హద్దులు చూపించాలి

వైఎస్‌ఆర్ జిల్లా పోరుమామిళ్లకు చెందిన గురు వినీత్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రి ఆర్మీలో జవాన్ గా పనిచేసి 2005లో రిటైర్ అయ్యారు. కాశీనాయన మండలం ఓబులవారిపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.1లో 5.00 ఎకరాలు అసైన్డ్ భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది. దీనికి సంబంధించి అసైన్డ్ డీ ఫారం పాసుపుస్తకాలు ఇచ్చింది. పొలం హద్దులు చూపలేదు. తమ తండ్రి 2020లో మరణించా రు. భూమి హద్దుల కోసం పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశాం.. కానీ ఎలాంటి చర్యలు లేవు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# విజయనగరం ఔన్నత్యాన్ని చాటిన ఉత్సవ్

- **విజయనగరం ఉత్సవ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్**
- **వచ్చే ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటన**





విజయనగరం (చైతన్యరథం): ఆధ్యాత్మిక చింతనకు, కళలకు, సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం విజయనగరం అని, వచ్చే ఏడాది రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల ఆధ్వర్యంలో విజయనగరం ఉత్సవ్‌ని మరింత ఘనంగా నిర్వహిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. విజయనగర చారిత్రక వైభవాన్ని చాటేలా నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవ్‌లో సోమవారం మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు విజయనగరం పైడితల్లి ఆలయం వద్ద మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయనగరం ఉత్సవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన లేజర్ షోను ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విజయనగరం నేలపై పుట్టిన మహనీయులను, విజయనగరానికి ఉన్న తెచ్చిన మహానుభావులను స్మరించుకున్నారు. ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం ప్రజల ఆరాధ్య దైవం పైడిమాంబ తల్లి దేవాలయం, సిరిమాను ఉత్సవాలు, రామతీర్థం, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన బొబ్బిలి వీణ వంటి ఎన్నో ప్రత్యేకతలతో ఇలా సిల్లుతున్న నగరం విజయనగరం అని పేర్కొన్నారు. ప్రధానంగా దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా అని ఎలుగెత్తి చాటిన గొప్ప కవి గురజాడ అప్పారావు, వయోలిన్ విద్వాంసులు, సంగీత సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా నిలిచిన ద్వారం వెంకటస్వామి నాయుడు, మల్లయుద్ధ ప్రవీణుడు కోడి రామమూర్తి తదితరుల గొప్పతనాన్ని అద్భుతంగా అభివర్ణించారు. ఇంతటి గొప్ప విజయనగరంలో ప్రసంగించడం గర్వంగా, అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

తెలుగు సినీ సంగీతంలో అత్యద్భుత గాయకుడిగా పేరొందిన ఘంటసాల వెంకటేశ్వరరావు పాటల్లో ఓనమాలు నేర్చుకున్న ప్రాంతం ఇదే అన్నారు. మధుర గాయని, గాన కోకిలగా పేరొందిన పి. సుశీలమ్మ గొంతెత్తి పాడిన ప్రాంతం ఇదే అన్నారు. విజయనగరం ఉత్సవ్‌ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను, ఎమ్మెల్యే అదితి గజపతి రాజుని, జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. విజయనగరం ఉత్సవ్ లో ప్రముఖ సింగర్ గీతా మాధురి ఆలపించిన గీతాలను ప్రశంసించారు. ఇటీవల విజయవాడ ఉత్సవ్ లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆమెను ప్రశంసించిన సందర్భాన్ని గుర్తు చేశారు.

2019-2024 వరకు ఈ తరహా ఉత్సవాలను రాష్ట్రంలో చూడలేదన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో కళలు కళావిహీనమయ్యాయి అన్నారు. గత ప్రభుత్వం కళలను, సాంస్కృతిక రంగాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం లోనే కళలకు పునర్ వైభవం వచ్చిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కళలను పోషిద్దాం.. రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళ్దామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

అంతకుముందు విజయనగరం జిల్లాకు చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్‌కి స్థానిక జెడ్ పీ గెస్ట్ హౌస్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్.ఆర్.ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి, విజయనగరం జిల్లా జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.

## శ్రీపైడితల్లి అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజానీకంపై ఉండాలి : అచ్చెన్నాయుడు



విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం శ్రీపైడితల్లి అమ్మవారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం దర్శించుకున్నారు. పూర్ణకుంభం, ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికిన దేవాదాయశాఖ అధికారులు, ఆలయ అర్చకులు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవస్థానం ఈవో అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని, అమ్మవారి దయతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. శ్రీపైడితల్లి ఆశీస్సులుతో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిపాదించిన పథకాలు, ప్రాజెక్టులు సత్ఫలితాలను ఇవ్వాలని దివ్యమైన, భవ్యమైన రాజధానిగా అమరావతి నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు.

## విద్యార్థినుల అస్వస్థతపై సమగ్ర నివేదిక ఇవ్వాలి : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లాలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కురుపాం గిరిజన పాఠశాలను సందర్శించారు. విద్యార్థినుల అస్వస్థతకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ ఘటనపై వైద్య, గిరిజన, సంక్షేమ శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. బాలికల అస్వస్థతకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనను సీఎం పర్యవేక్షిస్తున్నారని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విశాఖపట్నం కేజీహెచ్, పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. బాలికలు అస్వస్థతకు గల కారణాలు పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణ, వంట గది, బాత్రూం పరిశుభ్రంగా ఉండాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేయించి పాఠశాలలో జాయిన్ చేసుకోమని చెప్పారు. తరగతి గదులు, హాస్టల్ గదులు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

# ఎల్.హెచ్.ఎస్. నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**●ఫలించిన ఎంపీ కేశినేని శివనాథ్ నిరంతర కృషి**

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ప్రజల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి విజయవంతంగా పరిష్కార మార్గం చూపిస్తున్నారు. ఇటీవల ఎంపీ శివనాథ్ రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాసి, మధురానగర్ – వాంబే కాలనీ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను వివరించారు. వాంబే కాలనీ, అజిత్ సింగ్ నగర్ వంటి ప్రాంతాల నుండి లక్షకు పైగా కుటుంబాలు వివిధ అవసరాల కోసం నగరానికి వస్తుంటారని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు చెన్నై -హౌరా హై స్పీడ్ లైన్ దాటాల్సి రావడం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, కూలీలు, కాంట్రాక్షన్ వర్కర్లు, కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి రైల్వే లైన్ దాటుతున్న పరిస్థితిని ఎంపీ వివరిస్తూ తక్షణ చర్యలు అవసరమని విజ్ఞప్తి చేశారు. ఎంపీ లేఖపై స్పందించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, మధురానగర్ – వాంబే కాలనీ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే (ఎల్.హెచ్.ఎస్) నిర్మాణానికి ఆమోదం తెలిపి, డిజైన్ మరియు డ్రాయింగ్ పనులు ప్రారంభమయ్యాయని అధికారికంగా లేఖ ద్వారా ఎంపీకి తెలియజేశారు. ఈ నిర్ణయం వాంబే కాలనీ, మధురానగర్ ప్రజలకు ఎంతో ఊరట కలిగించింది. ఇకపై ప్రమాదకర రీతిలో రైల్వే లైన్ దాటాల్సిన అవసరం లేకుండా, భద్రతతో కూడిన రవాణా సదుపాయం లభించనుంది. ప్రజల ప్రాణ భద్రత కోసం పట్టుదలతో కృషి చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శివనాథ్ పార్లమెంటులోనూ, కేంద్ర స్థాయిలోనూ ప్రజల సమస్యలను బలంగా వినిపించి, అభివృద్ధి పనులకు అనుమతులు సాధించడంలో ముందుంటున్నారని ప్రజలు అభినందిస్తున్నారు.



अश्विनी वैष्णव
Ashwini Vaishnaw

Minister of Railways, Information & Broadcasting and Electronics & Information Technology
Government of India

Hon'ble Shri Kesineni Sivanath ji,

Kindly refer to your letter dated 05.08.2025 regarding construction of underpass between Madura Nagar and Vambay Colony of Vijayawada Parliamentary constituency.

You would be pleased to know that construction of LHS at above location has been sanctioned. Design and Drawings are under preparation.

With warm regards,

Sincerely,

Ashwini Vaishnaw

Shri Kesineni Shivnath
Hon'ble Member of Parliament
N.T.R Bhavan, Road No. 8
CTO Officers Colony
Vijayawada – 520 007

Room No.: 341, Rail Bhawan, Raisina Road, New Delhi-110001

## అంతర్గత డ్రైనేజీల అభివృద్ధిపై దృష్టి పెట్టండి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**●ప్రజల సమస్యల పరిష్కారం కోసమే.... సమీక్షా సమావేశాలు**



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ పట్టణ పరిధిలోని అంతర్గత డ్రైనేజీల సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్రమం తప్పకుండా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారు కాలనీలైన ధనియాలపేట కాలనీ, వాంబే కాలనీ, న్యూ ఇందిరానగర్ కాలనీల్లో రూ.10 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. గుడివాడ సత్యనారాయణపురంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై అధికారులతో ఎమ్మెల్యే రాము చర్చించారు. గుడివాడ పట్టణంలోని అంతర్గత డ్రైనేజీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రత్యేక ప్రణాళికలతో వాటిని అభివృద్ధి పరచాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ... ఎప్పటికప్పుడు ప్రజలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణంలో సానిటేషన్ మెరుగుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో గుడివాడ సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు. టిడ్కో కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన బోర్ వెల్స్ ద్వారా వస్తున్న నీటి నాణ్యతను తెలుసుకునేందుకు ల్యాబ్‌కు పంపుతున్నట్టు చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ సమీక్ష సమావేశంలో గుడివాడ ఆర్డిఓ బాల సుబ్రహ్మణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎం.ఈ ప్రసాద్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, లింగం ప్రసాద్, పంద్రాజ్ సాంబయ్య, మున్సిపల్ డి.ఇలు శివాజీ,సతీష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి వారి సేవాగుణం అభినందనీయం

- **దెందులూరు మండలంలో కొమ్మారెడ్డి పట్టాభి కుటుంబ సభ్యుల ఔదార్యం**
- **రూ.50 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం**
- **ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



దెందులూరు(చైతన్యరథం): "కొమ్మారెడ్డి" వారి సేవాగుణం ఎంతో అభినందనీయం అని, వారి తాత ముత్తాతల నుంచి వస్తున్న సేవ గుణాన్ని ఆదర్శంగా తీసుకుని సాటి మనుషులకు సాయం చేయటం కోసం, పోతునూరు గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు ముందు ఉండే నిగర్వి, మానవతా మూర్తి కొమ్మారెడ్డి రాంబాబు అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వారి సేవలను స్ఫూర్తిగా తీసుకుని మరెంతో మంది ప్రముఖులు ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగమై సమాజ ప్రగతికి దోహదపడాలని కోరారు. దెందులూరు మండలంలోని పోతునూరు గ్రామం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న గ్రామమని ఈ గ్రామం నుంచి పలువురు మంత్రులుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని వేధింపులకు గురి చేసినా వాటిని తట్టుకొని ఎదిరించి నిజాయితీ వైపు నిలబడిన వ్యక్తి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి కూడా పోతునూరు గ్రామానికి చెందిన వారే కావడం ఎంతో గర్వకారణమన్నారు. దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో కొమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొమ్మారెడ్డి సదాశివరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొమ్మారెడ్డి రాంబాబు ఆర్థిక సహకారంతో రూ.50 లక్షలతో గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అదనపు భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. గత వైసీపీ ప్రభుత్వ సమయంలో పోలవరం నియోజకవర్గంలో రెండుసార్లు వరదలు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో పోలవరం నియోజకవర్గంలోని ప్రజలకు సైతం పాలు కూరగాయలు వంటి నిత్యావసర సరుకులు అందించడానికి తమ అభ్యర్థన మేరకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి అక్కడి ప్రజలకు సైతం అండగా నిలిచిన వ్యక్తి కొమ్మారెడ్డి రాంబాబు అని తెలిపారు. పోతునూరు ఉంగ్రాజావరం రోడ్డు అధ్వానంగా ఉందని, అందుకు కలెక్టర్‌తో మాట్లాడి కోటి యాభై లక్షలు రూపాయలతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. ఏలూరు నుంచి మొదలుపెట్టి మల్కాపురం కొవ్వలి వరకు తన హయాంలో రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పలు కార్పొరేషన్‌లో డైరెక్టర్లు అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికీ లాభం

**●జీఎస్టీ 2.0పై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అవగాహన**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 24వ డివిజన్‌లో కూటమి నాయకులతో కలిసి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని దుకాణాలు, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. "జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి," అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు మాట్లాడుతూ జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏద్దెతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జీఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తూ ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ జీఎస్టీలో తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు.

చైతన్యరథం

## ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోవటం అంటే పారిపోవటమే

**● వైసీపీ నాయకులపై మండిపడ్డ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): శాసనసభ్యుడుగా గెలిచి అసెంబ్లీకి రాకపోవడం అంటే ప్రజాసమస్యలు పరిష్కరించలేక పారిపోవటం కాదా అని వైసీపీ ఎమ్మెల్యేలనుద్దేశించి ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సూటిగా ప్రశ్నించారు. పలమనేరు, కుప్పం, మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ బి సురేష్ బాబు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం ఉదయం చిత్తూరు జిల్లా మదనపల్లెలోని పీకేయమ్ ఉడా కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన యార్లగడ్డ వెంకట్రావ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సురేష్ బాబుకి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ... వైసీపీ నుంచి తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ ముఖం చూడకుండానే పదవి కాలం పూర్తవుతుందని బాధపడుతున్నారని, కనీసం పెద్దిరెడ్డి లాంటి సీనియర్లైన జగన్‌కు తగు సలహాలు ఇచ్చి ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలని సూచించారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి గైర్హాజరు కావటమంటే ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను, రాజ్యాంగాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకుల పేలటం మానుకోవాలని హితవు పలికారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా నాలుగుసార్లు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడుని గెలిపించిన కుప్పం ప్రజలను ఈ సందర్భంగా యార్లగడ్డ అభినందించారు. రాజకీయంగా చంద్రబాబుని విమర్శించ వచ్చుగాని పరిపాలనా దక్షతలో చంద్రబాబును మించిన నాయకుడు లేడని ఎమ్మెల్యే వెంకట్రావ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్ల పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో రూ. 3వేల కోట్ల బడ్జెట్ ను రూ.35 వేల కోట్లకు పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఇదే సమయంలో హైదరాబాద్ నుండి రూ.90 కోట్లు ఉన్న ఐటీ ఎగుమతులను రూ.2.71 లక్షల కోట్లకు పెంచడంలో చంద్రబాబు చేసిన కృషిని కొనియాడారు. చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ చేసిన రోజే వైసీపీ పతనం ప్రారంభమైందని వైసీపీ దుర్మార్గ పాలన నుండి ప్రజలు తమను తాము రక్షించుకుని కూటమి పార్టీలకి తిరుగులేని విజయం చేకూర్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలోని ప్రజలకు స్వేచ్ఛా వాయువులు లభించాయని వాట్సప్ కాల్ నుండి సాధారణ కాల్ మాట్లాడుకునే స్థితికి చేరుకున్నారని తెలిపారు. చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబు తన పరిధిలోని ఐదు నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని, ప్రజలకు చేదోడుగ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా యార్లగడ్డతో ఫోటోలు దిగేందుకు టిడిపి కార్యకర్తలు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, నగరి ఎమ్మెల్యే గాలి బాను, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, ఎమ్మెల్సీ శ్రీకాంత్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికీ లాభం

**● ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు**




మచిలీపట్నం (చైతన్యరథం): కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని ఏపీ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. స్థానిక 13వ డివిజన్‌లోని రామానాయుడు పేట సెంటర్లో కూటమి నాయకులతో కలిసి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని దుకాణాల వద్దకు వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. "జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి," అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏదైతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జీఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని దేశంలోని ప్రతి ఒక్కరూ హర్షిస్తున్నారని కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు.

## కల్తీమద్యంపై జగన్ చేస్తున్న విషప్రచారం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**● ప్రజల ప్రాణాలు తీయడానికే వారు తనకు అధికారమిచ్చారన్నట్టు జగన్ ఐదేళ్లు అడ్డగోలుగా దుర్మార్గాలకు పాల్పడ్డాడు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "తన స్వప్రయోజనాల కోసం జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ది పొందాలని చూస్తున్నాడు. ప్రజాసమస్యల పరిష్కారంలో, వారికి అందించే సంక్షేమ పథకాల్లో కూటమిప్రభుత్వం ఎంత చురుగ్గా పనిచేస్తోందో, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే, ప్రజలకు చెడుచేసే ఎటువంటి ఘటనలు, అంశాలపై అయినా అంతే వేగంగా స్పందిస్తోంది. తర, తమ బేధాలు లేకుండా ప్రజలకు కీడు చేసేవారిని కఠినంగా శిక్షిస్తామని ఇప్పటికే ప్రజా ప్రభుత్వం పలుమార్లు నిరూపించుకుంది." అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. తాజాగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీమద్యం ఘటనపై కూడా ప్రభుత్వం చాలా వేగంగా చర్యలకు ఉపక్రమించింది. జగన్ అవకాశవాద రాజకీయాలకు తావులేకుండా వెంటనే చర్యలు చేపట్టింది. కల్తీ మద్యం తయారీ కేసులో 14 మంది పాత్ర ప్రమేయాన్ని గుర్తించిన పోలీస్‌శాఖ, 10మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీనేతలైన జయచంద్రారెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయంపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. నిజానిజాలు బహిర్గతం కాకముందే వారి పేర్లు కల్తీమద్యం వ్యవహారంలో బయటకు వచ్చినవెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇంత జరిగినా జగన్మోహన్ రెడ్డి తన **అవకాశవాద, విద్వేష రాజకీయాలు వదలడం లేదు.**

ములకలచెరువు కల్తీమద్యంపై మాట్లాడేముందు.. జగన్ జంగారెడ్డి గూడెం కల్తీమద్యం మరణాలపై పెదవి విప్పాలి 2022లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో సంభవించిన కల్తీమద్యం మరణాలకు ఎవరు కారకులో, నాడు జరిగిన ఘటనపై ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఏం చర్యలు తీసుకున్నాడో, తన చేతికి మట్టి అంటకుండా నిజాలను ఎలా కప్పెట్టాడో ఆయనే ఇప్పుడు ఒకసారి ప్రజలకు చెబితే బాగుంటుంది. అదే విధంగా ఇటీవల విడుదలైన ఎన్.సీ.ఆర్.బీ నివేదిక, ప్రమాదమరణాలు–ఆత్మహత్యల సమాచార నివేదిక–2023లోని ఆధారాలతో కూడిన వాస్తవాలపై కూడా జగన్ స్పందించాలి.

**జగన్ ధనదాహం వల్లే జంగారెడ్డి గూడెం ఘటనలో 27మంది బలయ్యారు..**

ముఖ్యమంత్రిస్థానంలో ఉండి ప్రజల ప్రాణాలు పోతాయనే కనీస ఆలోచన లేకుండా కేవలం ధనదాహంతో కల్తీ, హానికరమైన విషపూరిత మద్యాన్ని ప్రోత్సహించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి. ములకలచెరువు కల్తీమద్యం ఘటనపై చంద్రబాబు సత్వరమే స్పందించి, సొంతపార్టీ వారిని కూడా ఉపేక్షించకుండా చర్యలు తీసుకున్నారు. అదే స్థాయిలో జగన్ ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో స్పందించారా? 2022 మార్చి 9 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన అంశాన్ని జగన్ అసెంబ్లీసాక్షిగా నీరుగార్చాడు. కల్తీ మద్యం కాటుకు 27 మంది అమాయకులు బలైతే. వారి మరణాలన్నీ సహజమరణాలుగా చిత్రీకరించి తన చేతులకు అంటిన పాపాన్ని జగన్ కడిగేసుకునే ప్రయత్నం చేశాడు. ముఖ్యమంత్రినని విషయం మర్చి.. స్వప్రయోజనాలు, దురాశతో హానికారక విషపూరిత మద్యం అమ్మి 3,500 కోట్ల కుంభకోణానికి కారకుడయ్యాడు". అని ప్రత్తిపాటి మండిపడ్డారు.

## జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఎమ్మెల్యే ఆనందబాబు అవగాహన



వేమూరు (చైతన్యరథం): జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పేరుతో నియోజకవర్గంలోని భట్టిప్రోలు రథం సెంటర్‌లో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, మహిళలు, యువత, వ్యాపారులు, దుకాణదారులతో సమావేశమై, జీఎస్టీ 2.0 ద్వారా లభించే పన్ను సదుపాయాలు, వ్యాపార సౌలభ్యం, పారదర్శకత, ఆర్థిక లాభాలు వంటి అంశాలను వివరించారు. అనంతరం దుకాణాలు, ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే చదలవాడ శ్రీకారం



నరసరావుపేట (చైతన్యరథం): నరసరావుపేట 1వ వార్డులో రూ.16.13 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు మరియు సైడ్ కాల్వను నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఉమ్మడి కూటమి నాయకుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇప్పటికే అనేక సీసీ రోడ్లు, కల్వర్టులు, సైడ్ కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయించారని స్థానికులు కొనియాడారు. అభివృద్ధి నిధుల కోసం సంబంధిత శాఖ మంత్రులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించేందుకు ఆయన చేసిన కృషి ఫలితంగా నరసరావుపేట నియోజకవర్గానికి ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ... "అభివృద్ధి మరియు సంక్షేమం ధ్యేయంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధిలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం" అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నారని అన్నారు.

## విద్యార్థులకు పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని విద్యార్థులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరో వరం ఇవ్వాలని నిర్ణయించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిమితి లేకుండా, ఎంతమంది విద్యార్థులైనా చదువుకునే వీలుండాలని చెప్పారు. అలాగే దేశంలో ఐఐటీ, ఐఐఎం నీట్ వంటి ఉన్నత విద్య చదవాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింప చేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సీఎం చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామని అన్నారు. మరోవైపు బీసీ విద్యార్థులు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమంపై మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఫరూఖ్, సవిత, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

# మార్కెట్ వ్యాపారులకు అండగా ఉంటాం

## అగ్ని ప్రమాద బాధితులకు భరోసా ఇచ్చిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం): అగ్ని ప్రమాదానికి గురైన నెల్లూరు సంతపేట పాత దుస్తుల మార్కెట్ ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు పరిశీలించారు. దుకాణదారుల బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. నేనున్నానంటూ వ్యాపారస్తులకు మంత్రి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మార్కెట్లో అగ్నిప్రమాద విషయం తెలియగానే అందరినీ అప్రమత్తం చేశానని తెలిపారు. వ్యాపారులకు అండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పానన్నారు. ప్రమాదానికి గురైన షాపులను ఆయన పరిశీలించానన్నారు. వచ్చే సోమవారంలోపు నవీకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు చెప్పిన విధంగా నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తెలిపారు. 2014లో సంతపేట మార్కెట్ ను అభివృద్ధికి శ్రీకారం చుట్టామని అయితే 90 శాతం పనులు కూడా పూర్తి చేసామని చెప్పారు.. గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ప్రారంభించలేదని మండిపడ్డారు.. మార్కెట్ వ్యాపారస్తులందరికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కప్పిర శ్రీనివాసులు ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి నగర అధ్యక్షుడు మామిడాల మధు, నగర మహిళా అధ్యక్షులు కపిర రేవతి, కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జీఎస్టీ తగ్గింపుతో రైతులకు మేలు

## టీడీపీ నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి వెల్లడి

రాయచోటి, (చైతన్యరథం): రైతులకు అవసరమయ్యే వ్యవసాయ పరికరాల కొనుగోలులో జీఎస్టీ తగ్గింపుతోరైతులకు ఎంతో లబ్ది జరుగుతుందని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.. సోమవారం 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' కార్యక్రమంపై రాయచోటి టౌన్ మాసా పేట నందలి మార్కెట్ యార్డులో వ్యవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్తంగా రైతులకు, ప్రజలకు అవగాహన కొరకు ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రదర్శన, అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలసి రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయచోటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన జీఎస్టీ విధానం వల్ల రైతులకు అవసరమయ్యే ట్రాక్టర్లు, డ్రిప్పు స్ప్రింకర్ల మీద ఐదు శాతం జీఎస్టీ మాత్రమే ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో ప్రత్యేక జిల్లాగా మార్కాపురం

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెల్లడి



మార్కాపురం, (చైతన్యరథం): పట్టణంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొండారెడ్డి కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ గురించి వివరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని పెన్షన్ 4000 రూపాయలు, మూడు గ్యాస్ సిలిండర్లు వంటి సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందుతుందని ముఖ్యంగా యువతకు ఈ సంవత్సర కాలంలోనే నాలుగు లక్షల 75 వేల ఉద్యోగాలు కల్పించామని వివరించారు. రానున్న నాలుగు సంవత్సరాలలో మాట ఇచ్చినట్టు మిగతా 17 లక్షల ఉద్యోగాలు యువత కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్రం కోసం నిరంతరం కష్టపడుతున్నారన్నారు. త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా వస్తుందని, మెడికల్ కాలేజీలు కూడా వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు. మినీ మిర్చి యార్డు వస్తుందని తద్వారా ప్రతి కుటుంబం సంతోషంగా ఉంటుందని అన్నారు. గంజాయి బ్యాచ్ ఆగడాలు ఇక సాగవన్నారు. ప్రజలు విద్యుత్ సమస్య గురించి తన దృష్టికి తీసుకువచ్చారని ఇప్పటికిప్పుడే విద్యుత్ అధికారులు ఈ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. ఈ జీఎస్టీ తగ్గింపుతో నిత్యవసర వస్తువులు, వ్యవసాయ పనిముట్లు, బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ద్విచక్ర వాహనాలు తదితర వస్తువుల ధరలు తగ్గింపుతో ప్రతి కుటుంబానికి దాదాపు 5 వేల నుండి పదివేల రూపాయలు ఆదాయం పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కూటమి నాయకులు, 14వ వార్డు కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో తిరుపతి ముందంజ

## 18 కేటగిరీల్లో 51 అవార్డులు, రాష్ట్ర స్థాయిలో తిరుపతి మునిసిపాలిటీకీ పురస్కారం

తిరుపతి, (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డుల ప్రక్రియలో తిరుపతి జిల్లా గర్వించదగ్గ విజయాన్ని సాధించింది. జిల్లా స్థాయిలో మొత్తం 18 విభాగాల్లో 51 అవార్డులు, రాష్ట్ర స్థాయిలో తిరుపతి మునిసిపాలిటీకి ఒక అవార్డు లభించడం విశేషం. ఈ సందర్భంగా తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, డైరెక్టర్ రమేష్ బాబు, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీపీఓ సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం వినూత్న థీమ్‌లతో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 9 నెలలుగా తిరుపతి జిల్లా తద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కలిగించేందుకు ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ అవార్డుల్లో భాగంగా ఉత్తమ హరిత అంబాసిడర్లు, 5, ఎన్‌జీఓలు, 2, స్వచ్ఛతా వారియర్లు, 5, అంగన్వాడీలు, 5, సర్కారు కార్యాలయాలు, 3, బస్ స్టేషన్లు 1, గ్రామ పంచాయతీలు 5, ఆసుపత్రులు, 3, హాస్టల్స్, 3, పరిశ్రమలు, 3, రెసిడెన్షియల్ పాఠశాలలు, 1, రైతు బజార్లు, 1, పాఠశాలలు, 5, గ్రామ సంస్థలు 5 తదితర విభాగాల్లో అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, స్వచ్ఛత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమవుతోందని, జిల్లా అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేసిన ఫలితంగా ఇవి సాధ్యమయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దూరదృష్టితో రాష్ట్రం పరిశుభ్రత పరంగా దేశానికే ఆదర్శంగా మారుతోందని, ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ శుద్ధి, ఆరోగ్య చైతన్యం, ప్లాస్టిక్ నిర్మూలన వంటి ముఖ్య అంశాల్లో ప్రజల్లో అవగాహన పెరిగిందని పేర్కొన్నారు. ఈ విజయాన్ని సాధించడంలో కలెక్టర్, కమిషనర్, అన్ని శాఖల అధికారులు, శానిటేషన్ సిబ్బంది ముఖ్య పాత్ర వహించారని ప్రశంసలు అందుకున్నారు. చివరగా, ఈ విజయం జిల్లాకు గర్వకారణం గా నిలిచిందని, రాబోయే రోజుల్లో తిరుపతి జిల్లాను "పూర్తి స్వచ్ఛ జిల్లా" కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.




# జగన్ పాలనలో 40 లక్షల బెల్ట్‌షాపులు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇలాంటి చట్ట విరుద్ధ చర్యలపై ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ తెలిపారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నాయకులు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, కట్టా సురేంద్రనాయుడులను పార్టీ నుండి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇది కూటమి తెలుగు దేశం పార్టీ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఎవరో ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టేలా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని వాస్తవాలను వక్రీకరించి జగన్ మద్యం కుంభకోణంలో కొండంత దోపిడీని కప్పిపెట్టుకొనే కుట్ర పూరితంగా నాటకం ఆడుతున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ హయాంలో విజయవాడలో వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు సంబంధించిన బార్‌లో కల్తీ మద్యం వల్ల 6గురు చనిపోతే సమర్థించిన ఘనుడు జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. మల్లాది విష్ణుని ఎందుకు ఆనాడు సస్పెండ్ చేయలేదని జగన్‌పై ఆయన విరుచుకుపడ్డారు. మద్యం మాఫియాలో భాగస్వాములు కావడం వల్లే వెనకేసుకొచ్చారన్నారు. కల్తీ మద్యంలో నిందితులుగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వైసీపీ పార్టీ నుంచి జగన్ రెడ్డి ఎందుకు సస్పెండ్ చేయలేదని విమర్శించారు. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదర్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్‌లు నిర్ధారించాయని, అయినా చర్యలు తీసుకోలేదన్నారు. జగన్ పాలనలో జంగారెడ్డి గూడెంలోనే కల్తీ నాటుసారా తాగి 27 మంది పేదల ప్రాణాలు పోతే వారిపై చర్యలు తీసుకోకుండా సమర్థించారన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో 40 లక్షల బెల్ట్ షాపులు నడిచాయని, బెల్ట్ షాపులు నడిపిన వారికి తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

## కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, (చైతన్యరథం): రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు గ్రామంలో సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎకరా స్థలంలో రూ.4 కోట్ల వ్యయంతో 33 / 11 నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా అందిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా రైతుల సంక్షేమం కోసం అనేక విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యుత్తును ఆదా చేయాలని దీనివల్ల రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటిపైన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక విద్యుత్ బల్బ్ కూడా వేయలేకపోయారని వైసీపీ పార్టీని విమర్శించారు. సోలార్ రాకతో 2027 నాటికి 50 శాతం కాలుష్య రహిత ప్రాంతాలుగా 2047 నాటికి కాలుష్య రహిత భారత్ గా వర్ధిల్లుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిపై సూర్య ఘర్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ రాయితీ సౌకర్యం కల్పిస్తుందని ఇందుకు బ్యాంకు రుణం కూడా అందజేస్తారన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తామని పేర్కొన్నారు. వెంగళమ్మ చెరువు గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో ఇక్కడ విద్యుత్ సబ్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సుమారు 5000 కనెక్షన్లు, రెండువేల రైతుల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయనీ తెలిపారు. ఈ లోవోల్టేజి సమస్యను పరిష్కరించడానికి ఈ నూతన సబ్ స్టేషన్ మంజూరు చేశామని తెలిపారు. ట్రాన్స్ కో ఎస్ ఈ సంపత్ కుమార్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వంలో విద్యుత్ శాఖ అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ వల్ల రైతులకు వ్యవసాయ ట్రాక్టర్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ శివరాం డి ఈ కన్స్ట్రక్షన్ శ్రీధర్, ఈఓఆర్డి ఇందిరా ఏవో శ్రీవాణి,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు విజయ కుమార్ ,శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, ఆదినారాయణ రెడ్డి, బొమ్మయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోండి

## ప్రొద్దుటూరు ప్రజలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపు



ప్రొద్దుటూరు, (చైతన్యరథం): అనారోగ్య పరిస్థితులతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన 99 మంది లబ్ధిదారులకు 49,49,044 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను, రాజుపాలెం మండలం గాదెగూడూరు గ్రామానికి చెందిన గోన అభిషేక్ లబ్ధిదారుని 10 లక్షల ఎల్వోసీని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్వోసీలు అందిస్తూ తానున్నానని భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలందరూ అండగా ఉండాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పేదల మేలు కోరే మంచి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సుధాకర్ రెడ్డి, వద్ది బాలుడు, ఘంటసాల వెంకటేశ్వర్లు, నూరి, కౌన్సిలర్ కమాల్ బాషా, సోమ బాలయ్య, లక్ష్మీపేట గురివి రెడ్డి, సానా వెంకట సుబ్బారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సిద్దయ్య, శ్రీనివాసుల రెడ్డి, పగిడాల సుబ్బారెడ్డి, ఇట్టే సునీల్ తదితరులు పాల్గొన్నారు.



వివిధ కారణాలపై అనంతపురం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే పరిటాల సునీత




పుట్టపర్తి శిల్పారామంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా అవార్డు పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే సిందూర తదితరులు

# కృష్ణమ్మ పరవళ్లతో మురిసిన మడకశిర

## జలహారతి పట్టిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, చైతన్యరథం): హంద్రీనీవా ప్రాజెక్టులో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర నియోజకవర్గంలోని మనూరు చెరువులోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కిన సందర్భంగా కృష్ణా జలాలకు మడకశిర శాసనసభ్యుడు టీటీడీ పాలకమండలి సభ్యులు రాజు జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని మడకశిర టీడీపీ నేతలు పండుగ వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నియోజకవర్గ పార్టీ నాయకులు పాల్గొని జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు మనూరు చెరువులో కేరింతలు కొడుతూ కృష్ణా జలాలకు స్వాగతం పలికారు. జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర నియోజకవర్గ రైతులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, సింగిల్ విండో అధ్యక్షులు, మహిళలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మారుమూల గ్రామాలకూ మెరుగైన వైద్యసేవలు

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పరిటాల శ్రీరామ్



ధర్మవరం, (చైతన్యరథం): మారుమూల గ్రామాలకు కూడా మెరుగైన వైద్యం అందించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తుమ్మల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా ధర్మవరం మండలంలోని తుమ్మల గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. అలాగే సూపర్ జీఎస్టీ సేవింగ్స్ కార్యక్రమంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నిర్వహించిన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తుమ్మల గ్రామంలో రైతు సేవా కేంద్రం. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లగానే.. వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు అందించే విధంగా ఇలాంటి హెల్త్ సెంటర్ల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. రెండు, మూడు గ్రామాలకు ఒకచోట హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రజల వద్దకు వైద్యం తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. సూపర్ సిక్స్ అయినా ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం అయినా వారు ఆర్థికంగా బలపడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో వైసీపీ నాయకులు తమ భూములకు ధరలు పెంచుకున్నారన్నారు. మరోవైపు మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేశారన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు ఎక్కడికక్కడ అసంపూర్తిగా మిగిల్చిపోయారన్నారు. ఈ ఏడాదిలో 1200 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. మొత్తం ఒక్కో ఆరోగ్య కేంద్రానికి 55 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే బిఎస్సి నర్సింగ్ చేసిన సిబ్బందికి ప్రత్యేకంగా ఒక గదిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు పెద్ద ఎత్తున హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 14 రకాల పరీక్షలు, 105రకాల మందులు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉండేదన్నారు. వాటిని రెండు స్లాబులకు తగ్గించడం వలన అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. నిత్యవసరాల దగ్గర నుంచి రైతులు ఉపయోగించే ట్రాక్టర్ల వరకు ప్రతి ఒక్కటీ ధరలు తగ్గాయన్నారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రతి పథకం ద్వారా అర్హులైన అందరికీ పార్టీలకతీతంగా సాయమందుతోందన్నారు. ప్రధాని మోడీ సహకారంతో.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని ఆయన తెలిపారు.

చైతన్యరథం

# మోగిన బిహార్ ఎన్నికల నగారా

**- రెండు విడతలుగా వచ్చేనెల 6, 11 తేదీల్లో పోలింగ్**

**- షెడ్యూలు విడుదల చేసిన ఎన్నికల కమిషన్**




బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బిహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. ప్రస్తుతం బిహార్లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నితీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగడ్ బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నితీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

### ఆమె పిల్లలతో గుహలో మగ్గుతుంటే..

# మీరు గోవాలో ఏం చేస్తున్నారు

**- ఇజ్రాయెల్ వ్యాపారవేత్తపై సుప్రీం ఆగ్రహం**



కర్ణాటకలోని గోకర్ణ గుహలో రహస్య జీవనం సాగిస్తూ కనిపించిన రష్యన్ మహిళ కేసులో సుప్రీం కోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆమె ఇద్దరు పిల్లలకు తండ్రిగా చెబుతున్న వ్యక్తిపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పిల్లలు గుహలో ఉంటే. మీరు గోవాలో ఏం చేస్తున్నారని ప్రశ్నించింది.గోకర్ణ గుహలో రహస్యంగా జీవించిన నైనా కుటినా (40), తన ఇద్దరు కుమార్తెలు ప్రస్తుతం పోలీసుల సంరక్షణలో ఉన్నారు. తన భర్త ఇజ్రాయెల్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అని ఆమె వెల్లడించారు. ఆ కుమార్తెల తండ్రిని తానేనని, వారిని రష్యాకు తరలించొద్దని ఇజ్రాయెల్ దేశస్థుడు గోల్డ్ స్టీన్ ఇటీవల సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో విచారణ జరిగింది. "వాళ్లు గుహలో ఉంటే మీరు గోవాలో ఏం చేస్తున్నారు? ఈ దేశం అందరికీ స్వర్గధామంగా మారింది. ఎవరైనా వచ్చి ఇక్కడ ఉండిపోవచ్చని అనుకుంటున్నారు" అని అసహనం వ్యక్తం చేసింది. గత జులై నెల 11వ తేదీన గుహలో నైనా కుటినాను గుర్తించగా, అప్పుడు ఆమె వద్ద ఎలాంటి చట్టబద్ధ పత్రాలు లభించలేదు. దీనిపై స్పందించిన రష్యా ఎంబసీ అత్యవసర ప్రయాణ పత్రాలు జారీ చేసింది. అప్పుడే గోల్డ్ స్టీన్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆ ఇద్దరు తన పిల్లలని, వారిని రష్యాకు తరలించవద్దని కోరారు. తన పిల్లల జాడ తెలియకపోవడంతో గత ఏడాది పనాజీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని కూడా తెలిపారు. అయితే హైకోర్టు అతడి పిటిషన్‌ను కొట్టివేసింది. నైనా, ఆమె పిల్లల్ని రష్యాకు పంపేలా కేంద్రం తీసుకుంటున్న చర్యలను అనుమతించింది.

సాధ్యమైనంత త్వరగా తాను రష్యా వెళ్లాలనుకుంటున్నానని ఎంబసీ వద్ద నైనా చెప్పిన విషయాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. మరోవైపు ఆ తల్లీపిల్లలు గుహలో ఎందుకు జీవిస్తున్నారో గోల్డ్‌స్టీన్ న్యాయస్థానం ఎదుట సరైన సమాధానం చెప్పలేకపోయారు. తాజా విచారణలో సుప్రీంకోర్టు కూడా అదే ప్రశ్న వేసింది. అసలు మీ హక్కు ఏంటి? మీరు ఎవరు? అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఆ పిల్లలకు తండ్రినని సమాధానం ఇవ్వగా.. దానికి సంబంధించిన పత్రాలు చూపించాలని అడిగింది. ఇదొక పబ్లిసిటీ వ్యాజ్యంలా ఉందని కూడా వ్యాఖ్యానించింది. అలాగే తన పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు గోల్డ్‌స్టీన్‌కు అనుమతి ఇచ్చింది.

### ప్రత్యేక సవరణతో ఓటర్ల జాబితా శుద్ధీకరణ

# బిహార్‌లో 68 లక్షల ఓటర్ల తొలగింపు

ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)తో బిహార్‌లో ఓటర్ల జాబితా 'శుద్ధీకరణ' జరిగిందని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఉద్ఘాటించారు. 22 ఏళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ప్రక్షాళన చోటుచేసుకుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను సమీక్షించేందుకు బిహార్లో రెండు రోజుల పాటు పర్యటించిన జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలతో కలిసి పట్నాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22తో ముగియనున్న నేపథ్యంలో ఆ లోపే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని సీఈసీ వెల్లడించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో అనేక కొత్త విధానాలకు శ్రీకారం చుడతామని, తగిన సమయంలో వాటిని దేశమంతటికీ విస్తరిస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక 15 రోజుల్లోపే ఎపిక్ కార్డులు అందేలా చూడటం, పోలింగ్ కేంద్రాల వద్ద మొబైల్ డిపాజిట్ సదుపాయం కల్పించడం, ఈవీఎం డేటా సరిపోలడం లేదంటూ ఫిర్యాదులు వచ్చినప్పుడు వీవీప్యాట్ స్లిప్పులను తప్పనిసరిగా వెరిఫై చేయడం, ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల కలర్ ఫొటోలను ఉంచడం వంటివి ఇందులో ఉన్నట్లు తెలిపారు.

**మరో 3.66 లక్షల మంది పేర్లు తొలగించాం**

"ఆగస్టులో ముసాయిదా ప్రచురణకు ముందే బిహార్ ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేర్లను తొలగించాం. నెల పాటు సాగిన క్లెయిములు అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియతో మరో 3.60 లక్షల మంది పేర్లను తీసేశాం. భారతీయులు కానివారు, మరణించినవారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయినవారు, ఓటరుగా ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేరు నమోదు చేసుకున్నవారి పేర్లనే తొలగించాం. తమ పేరును తప్పుగా తొలగించినట్లు ఎవరైనా భావిస్తే.. సంబంధిత జిల్లా ఎన్నికల కార్యాలయాల్లో దరఖాస్తు సమర్పించుకోవచ్చు" అని జ్ఞానేశ్ కుమార్ వివరించారు.

# బిహార్ ఎన్నికల బరిలోకి తొలిసారి ఆమ్ ఆద్మీ

**వెల్లడించి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్**

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో బిహార్‌లో రాజకీయాలు మరింత జోరందుకున్నాయి. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో (243) పోటీ చేయనున్నట్లు 'ఆమ్ ఆద్మీ పార్టీ' ప్రకటించింది. 11 మంది అభ్యర్థులతో తొలి జాబితాను కూడా విడుదల చేసింది. ఇప్పటికే జాతీయ పార్టీగా గుర్తింపు పొందిన 'ఆప్'.. బిహార్ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగడం ఇదే తొలిసారి. ఢిల్లీ, పంజాబ్‌లో నుసరించిన పాలనా విధానాలను బిహార్లోనూ అమలు చేస్తామని పార్టీ రాష్ట్ర ఇన్చార్జి అజేశ్ యాదవ్ తెలిపారు. "అభివృద్ధి, పాలనకు సంబంధించి మా దగ్గర విజయవంతమైన నమూనా ఉంది. ప్రజా సంక్షేమం విషయంలో ఆప్ చేసిన పనులు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. గతంలో ఢిల్లీలో ఆప్ ప్రభుత్వ ఏర్పాటుకు పూర్వాంచల్ ప్రాంత ప్రజలు సహకరించారు. ఇప్పుడు బిహార్‌లోనూ అండగా నిలుస్తారని ఆశిస్తున్నామని పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విశ్వాసం వ్యక్తం చేశారు" అని అజేశ్ పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల్లో ఇతర పార్టీలతో జట్టుకట్టే అంశాన్ని ఆప్ రాష్ట్ర సహాయక ఇన్చార్జి అభినవ్ రాయ్. తోసిపుచ్చారు. ప్రజలతోనే తమకు పొత్తు ఉందని పేర్కొన్నారు. ఇతర పార్టీలు, కూటములతో కలసి పోటీ చేసే అవకాశం లేదని స్పష్టం చేశారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఇప్పుడిప్పుడే సంస్కరణల గురించి మాట్లాడటం ప్రారంభించారని, వాటిని తాము ఇప్పటికే క్షేత్రస్థాయిలో అమలు చేశామన్నారు. ఇదిలావుండగా ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని చెప్పారు. ఓటర్లలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారు.

## ఎయిర్ ఇండియా ఘటనపై విచారణ సీరియస్

**విచారణలో కీలకంగా మారిన ర్యాట్ యాక్టివేషన్**




ఎయిరిండియా విమానానికి ఎలాంటి ఎమర్జెన్సీ లేకపోయినా ర్యాట్ యాక్టివేట్ అయిన ఘటనను కేంద్రం తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై సోమవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ దర్యాప్తు ప్రారంభించింది. అమృత్సర్ నుంచి శనివారం బ్రిటన్‌లోని బర్మింగ్ హామ్‌కు చేరుకున్న ఎయిరిండియా-బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానం (ఏఐ117)లో ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు ర్యాట్ యాక్టివేట్ అయిన సంగతి తెలిసిందే. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే యాక్టివేట్ అయ్యే ర్యామ్ ఎయిర్ టర్బైన్ (ర్యాట్) వ్యవస్థ ఉన్నట్టుండి ఆన్ కావడం సిబ్బందిని కలవరపాటుకు గురిచేసింది. సాధారణంగా విమానంలోని రెండు ఇంజిన్లూ విఫలమైనప్పుడు లేదా ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్, హైడ్రాలిక్ వ్యవస్థల్లో పూర్తిస్థాయిలో వైఫల్యం చోటుచేసుకున్నప్పుడు మాత్రమే ర్యాట్ ఆటోమేటిగ్గా యాక్టివేట్ అవుతుంది. అది గాలి వేగాన్ని ఉపయోగించి అత్యవసర శక్తిని ఉత్పత్తి చేస్తుంది. కానీ అన్ని వ్యవస్థలూ సాధారణ స్థితిలోనే ఉన్నా, 400 అడుగుల ఎత్తులో ర్యాట్ యాక్టివేట్ అయినట్లు ఎయిరిండియా తెలిపింది. మామూలుగా అది బయటకు వచ్చిందంటే.. విమానం పెను ఇబ్బందుల్లో ఉన్నట్లే. ఈ ఘటనపై దర్యాప్తులో భాగంగా డీజీసీఏకు చెందిన ఎయిర్ సేఫ్టీ విభాగం అన్ని అంశాలను పరిశీలించనుంది. ఈ బోయింగ్ మోడల్ విమానమే ఈ ఏడాది జూన్లో అహ్మదాబాద్ లో ఘోర ప్రమాదానికి గురైంది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్లు ఆగిపోయినట్లు 'ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో' ప్రాథమిక నివేదిక విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇంజిన్లు శక్తిని కోల్పోయిన తర్వాత ర్యామ్ ఎయిర్ టర్బైన్ యాక్టివేట్ చేసినట్లు గుర్తించింది. ఇది యాక్టివేట్ అయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించిందని ఏఏఐబీ తమ నివేదికలో వెల్లడించింది. అయినా సరే ఆనాడు విమానం ప్రమాదానికి గురైంది.

## సుప్రీం కోర్టులో సంచలనం

**- సీజేఐపై దాడికి న్యాయవాది యత్నం**

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు**




దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ న్యాయవాది యత్నించాడు. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్నవారంతా కలవరపాటుకు గురయ్యారు. సుప్రీంకోర్టులో కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐ పైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. అనంతరం తన విచారణను కొనసాగించారు. ఘటనకు కారణమైన న్యాయవాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# పాక్‌కు జెట్ ఇంజన్లు ఇవ్వట్లేదు!

- భారత్‌ను ఇబ్బంది పెట్టే నిర్ణయాలు తీసుకోబోం
- తప్పుడు వార్తలను ఖండించిన రష్యా



పాకిస్థాన్‌కు తాము ఫైటర్ జెట్ ఇంజన్లు సరఫరా చేస్తున్నట్లు వచ్చిన వార్తలను రష్యా ఖండించింది. భారత్‌ను ఇబ్బంది పెట్టే పని చేయబోమని తేల్చి చెప్పింది. చైనా తయారీ జేఎఫ్-17 థండర్ బ్లాక్-3 యుద్ధ విమానాలకు అమర్చేందుకు కీలకమైన ఆర్‌డీ-93ఎంఏ ఇంజన్లను పాక్‌కు రష్యా సరఫరా చేస్తోందని.. మోదీ మార్కు దౌత్యం విఫలమైందని.. కేంద్రం దీనికి జవాబు చెప్పాలని కాంగ్రెస్ శనివారం డిమాండ్ చేసింది. ఈ వార్త అర్థరహితమని రష్యా ప్రభుత్వ వర్గాలు తాజాగా తేల్చిచెప్పాయి. పాక్‌తో ఆ స్థాయిలో మిలిటరీ సహకారం లేదని స్పష్టం చేసినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ నివేదించింది. పాక్‌కు రష్యా ఫైటర్ జెట్లు సరఫరా చేస్తుందన్న వార్తలపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ శనివారం 'ఎక్స్'లో స్పందిస్తూ.. ప్రధాని మోదీ దౌత్యం దేశ ప్రయోజనాల కంటే తన ఇమేజ్‌ను పెంచుకోవడం కోసం ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. ఒకప్పుడు భారత్‌కు అత్యంత విశ్వసనీయ వ్యూహాత్మక మిత్ర దేశంగా ఉన్న రష్యా.. భారత్ అభ్యర్థనలను విస్మరించి, పాక్‌కు జెట్ ఇంజన్లు సరఫరా చేసేందుకు ఎందుకు ముందుకెళ్తోందో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



## వైద్యశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకు గాను మేరీ ఇ. బ్రంకో, ఫ్రెడ్ రామ్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం వరించింది. రోగ నిరోధక వ్యవస్థ కు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్లోని స్టాక్ హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్‌డెల్ అమెరికాకు చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకు గానూ ఈ ముగ్గురికీ నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. "రోగనిరోధక వ్యవస్థ ఎలా పని చేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయి" అని నోబెల్ కమిటీ చైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

## భారత సంతతి వ్యాపారి దారుణ హత్య



అమెరికాలోని పెన్సిల్వేనియాలో భారత సంతతి వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. తన మోటెల్ బయట జరుగుతున్న వివాదాన్ని ఆపేందుకు వెళ్లి 51 ఏళ్ల రాకేశ్ ఇహాగబన్ ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..భారత సంతతికి చెందిన రాకేశ్ పిట్స్‌బర్గ్‌లోని రాబిన్సన్ టౌన్ షిప్‌లో మోటెల్ నడుపుతున్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన మోటెల్ ఎదుట ఉన్న పార్కింగ్‌లో గొడవ జరగడంతో దాన్ని ఆపేందుకు ఆయన బయటకు వెళ్లారు. ఎందుకు గొడవ పడుతున్నారని రాకేశ్ అడగడంతో నిందితుడు తన వద్ద ఉన్న తుపాకీతో పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో ఆయనపై కాల్పులు జరిపాడు. దీంతో రాకేశ్ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ సమాచారమందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని 37 ఏళ్ల స్టాన్లీ యుజెన్ వెస్టాగా గుర్తించారు. నిందితుడు అప్పటికే పార్కింగ్ వద్ద మరో యువతిపై కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు గత రెండు వారాలుగా రాకేశ్ నిర్వహిస్తోన్న మోటెల్లోనే అద్దెకు దిగినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. స్టాన్లీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా గత నెల డాలస్‌లోనూ ఇదేతరహా ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. స్థానికంగా ఓ మోటెల్ మేనేజర్గా పనిచేస్తోన్న భారత సంతతి వ్యక్తి చంద్రమౌళి నాగమల్లయ్యను సహోద్యోగి కత్తితో నరికి చంపిన ఘటన తీవ్ర దుమారం సృష్టించింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. హత్యకు కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామన్నారు.

# ఎవరెస్ట్‌పై మంచు తుపాను


- చిక్కుకున్న 1000 మంది పర్వతారోహకులు
- కొనసాగుతున్న సహాయక చర్యలు



బీజింగ్: ప్రపంచంలోనే అతిపెద్ద పర్వతం ఎవరెస్ట్‌పై మంచు తుపాను బీభత్సం సృష్టించింది. దీంతో వేల అడుగుల ఎత్తులో దాదాపు 1000 మంది పర్వతారోహకులు మంచు శిఖరంపై చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు స్థానికులతో కలిసి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. టిబెట్‌లో ఎవరెస్ట్ పర్వతం తూర్పువాలు వైపు శుక్రవారం సాయంత్రం నుంచి దట్టంగా మంచు కురుస్తోంది. ఆదివారానికి అది మంచు తుపానుగా మారింది. దీంతో దాదాపు 1000 మంది క్యాంప్ సైట్ల వద్ద చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 350 మందిని రక్షించి క్యుడాంగ్ అనే చిన్న టౌన్ షిప్‌కు తరలించారు. ఎవరెస్ట్ పైకి వెళ్లే మార్గాల్లో భారీగా మంచు చరియలు పడి దారులు మూసుకుపోయాయి. దీంతో వాటిని తొలగించేందుకు వందలాది మంది స్థానికులు, రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

సాధారణంగా ఈ వైపు నుంచే పర్వతారోహకులు, హైకర్లు ఎక్కువగా ఎవరెస్ట్ పైకి వెళ్లేందుకు ప్రయత్నిస్తారు. ఇప్పుడు చైనా లో సెలవులు కావడంతో ఈ రద్దీ మరింత ఎక్కువగా ఉంది. అదే సమయంలో మంచు తుపాను సంభవించడంతో వీరంతా పర్వతంపై చిక్కుకుపోయారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో హైకర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కొంతమంది హైకర్లు హైపోథెర్మియా బారినపడినట్లు రెస్క్యూ బృందం వెల్లడించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శనివారం నుంచి ఎవరెస్ట్ పైకి వెళ్లేందుకు అనుమతులు నిలిపివేశారు. సాధారణంగా అక్టోబరులో ఈ మంచు పర్వతంపై ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉంటాయి. మరోవైపు, నేపాల్లో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం కారణంగా ఇప్పటివరకు 52 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఫ్రాన్స్ ప్రధాని సెబాస్టియన్ రాజీనామా



ఫ్రాన్స్ రాజకీయాలు మరోసారి సంక్షోభంగా మారాయి. కొత్తగా నియమితులైన ప్రధానమంత్రి సెబాస్టియన్ లెకార్ను తన మంత్రి వర్గాన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే రాజీనామా చేశారు. ఈ రాజీనామాతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు ఏడాది కాలంలో ఐదో ప్రధానమంత్రిని నియమించే సవాల్ ఎదురైంది. గత నెలలో ఫ్రాన్సిస్ బేరో విశ్వాస పరీక్షలో ఓడిపోవడంతో లెకార్ను ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. సెబాస్టియన్ కేవలం 27 రోజులు మాత్రమే పదవిలో ఉన్నారు. దీంతో ఆయన ఫ్రాన్స్ చరిత్రలో అతి తక్కువ కాలం పదవిలో ఉన్న ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు.

# ఇల్లినోయీకి భద్రతా బలగాలు

- డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం
- వలసదారుల ఆందోళనలను అణచివేసేందుకే..



వాషింగ్టన్: ఇల్లినోయీ రాష్ట్రానికి కేంద్ర భద్రతా బలగాలకు చెందిన 300 మందిని పంపాలని ట్రంప్ నిర్ణయించారు. షికాగోలో నేరాలు, అల్లకల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఈ బలగాలను పంపాలని నిర్ణయించామని ట్రంప్ అధికార యంత్రాంగం శనివారం వెల్లడించింది. మరోవైపు ఒరేగాన్లోని పోర్ట్‌లాండు 200 మందిని పంపాలన్న నిర్ణయాన్ని ఫెడరల్ కోర్టు అడ్డుకుంది. కేవలం చిన్న ఆందోళనలను కారణంగా చూపి కేంద్ర బలగాలను పంపాలని ట్రంప్ నిర్ణయించడం అనుచితమని ఫెడరల్ జడ్జి స్పష్టం చేశారు. ఈ రెండూ డెమొక్రటిక్ పార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాలే కావడం గమనార్హం. రెండోసారి అధికారంలోకి వచ్చాక దేశంలోని 10 నగరాలకు కేంద్ర బలగాలను పంపాలని ట్రంప్ నిర్ణయించారు. ఇప్పటికే కొన్ని నగరాలకు పంపారు. ఇందులో బాల్టిమోర్, మెంఫిస్, ద డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా, న్యూ ఆర్లీన్స్, ఓక్లాండ్, శాన్‌ఫ్రాన్సిస్కో, లాస్ ఏంజెలెస్, షికాగో, పోర్ట్‌లాండ్ తదితర నగరాలు ఉన్నాయి. షికాగోలో ఈ నెల మొదటి వారంలో అక్రమ వలస దారుల వేట మొదలైంది. వలసదారులు, లాటిన్ దేశాల వారు అధికంగా ఉన్న ప్రాంతాల్లో తనిఖీల కారణంగా స్థానికులు అసహనానికి గురవుతున్నారు. ఈ తనిఖీలకు వ్యతిరేకంగా వలస సేవల కేంద్రం వద్ద తరచూ ఆందోళనలు జరుగుతున్నాయి.

# పాక్ బ్యాటర్ రనౌట్ వివాదం




*భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ అంటే ఏదొక వివాదం తలెత్తాల్సిందేలా కనిపిస్తోంది. గత ఆసియా కప్‌లో పాక్ ప్లేయర్లు, పీసీబీ చీఫ్ 'పిల్ల చేష్టలు' చూశాం. ఇప్పుడు మహిళల వన్డే ప్రపంచకప్ లోనూ ఓ వివాదం రేగింది. కానీ, ఐసీసీ నిబంధనల ప్రకారం అది సరైందిగానే తేలింది. కొలంబో వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై ఇండియా ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 248 పరుగుల లక్ష్య ఛేదనలో పాక్ 159 పరుగులకే ఆలౌటైంది. అయితే, ఆ జట్టు బ్యాటర్ మునీబా రనౌట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.*

*భారత బౌలర్ క్రాంతి గౌడ్ వేసిన బంతిని ఆడబోయే క్రమంలో మునీబా ప్యాడ్లను తాకింది. టీమ్ ఇండియా గట్టిగా ఎల్బీ కోసం అప్పీలు చేసింది. కానీ, ఫీల్డ్ అంపైర్ ఔట్ ఇవ్వలేదు. అయితే, సూపర్ ఫీల్డింగ్ చేసిన దీప్తి శర్మ నేరుగా స్టంప్స్‌ను గిరాటేసింది. దీంతో రనౌట్ కోసం మరోసారి భారత క్రికెటర్లు అప్పీలు చేశారు. మునీబా మాత్రం తాను బ్యాట్‌ను క్రీజ్ లోపలే పెట్టినట్లు భావించింది. తీరా, సమీక్షలో బ్యాట్ గాల్లో ఉన్నట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించారు. దీంతో మునీబా నిరాశగా పెవిలియన్‌కు చేరింది. ఇదే విషయంపై పాక్ కెప్టెన్ ఫాతిమా సనా మాత్రం ఫోర్త్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగింది. కానీ, ఐసీసీ నిబంధనల ప్రకారం పాక్ బ్యాటర్ ఔట్ కావడంతో ఫోర్త్ అంపైర్ కూడా ఇదే విషయాన్ని ఫాతిమాకి స్పష్టంచేశారు. మ్యాచ్ అనంతరం పాక్ టీమ్ కూడా విలేకర్ల సమావేశంలో ఈ వివాదానికి ముగింపు పలికింది. ఆ విషయంలో తమకు ఎలాంటి అనుమానం లేదని పేర్కొంది.*

*క్రికెట్ నిబంధనలను రూపొందించే ఎంసీసీ చట్టం ప్రకారం.. ఆ బ్యాటర్ క్రీజ్‌లో లేకపోతే ఔట్ అయినట్లే లెక్క. బ్యాట్ లేదా పాదం లేదా శరీరంలోని ఏ భాగమైనా సరే క్రీజ్ లోపల ఉండాల్సిందే. క్రీజ్ లైన్ పైన ఉన్నా సగం కంటే బయటకు ఉంటే ఔట్‌గానే పరిగణిస్తారు. ఇప్పుడు మునీబా విషయంలోనూ ఇదే జరిగింది. బంతి స్టంప్స్‌ను తాకేలోగా ఆమె తన బ్యాట్‌ను క్రీజ్లో ఉంచలేదు. బ్యాట్ గాల్లో ఉండటంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా నిర్ణయించారు. ఒకవేళ భారత్ ఎల్బీ కోసం డీఆర్ఎస్ తీసుకొని ఉంటే మాత్రం రనౌట్ అయ్యే ప్రమాదం నుంచి మునీబా తప్పించుకొనేది. అప్పటికి బంతి డెడ్ అవుతుంది కాబట్టి రనౌల్‌ను పరిగణించేవారు కాదు. భారత్ అలా చేయకుండా రనౌట్ కోసం వెళ్లింది. ఫలితం సాధించింది. అయితే, రిప్లేలో ఎల్బీగా అవుట్ అయినట్లు కూడా తేలడం గమనార్హం.*

# అందుకే కెప్టెన్‌గా రోహిత్ తొలగింపు..




టీమిండియాకు నాయకత్వం వహించిన వారిలో రోహిత్ శర్మ ఎన్నో గుర్తుండిపోయే విజయాలు అందించాడు. రోహిత్ సారథ్యంలోని టీమిండియా 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు వెళ్లింది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ సాధించింది. వన్డేల్లో రోహిత్‌కు మంచి రికార్డ్ ఉంది. దీంతో 2027లో జరుగబోయే ప్రపంచకప్ వరకు టీమిండియా వన్డే సారథ్యం రోహిత్‌దేనని అందరూ అనుకున్నారు. అయితే సెలక్టర్లు మాత్రం అందరికీ షాకిస్తూ ఈ నెలలో ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. రోహిత్‌ను సారథ్యం నుంచి తప్పించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రోహిత్‌ను అవమానించారని అతడి అభిమానులు ఆరోపిస్తున్నారు. అయితే టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచన మాత్రం భిన్నంగా ఉందట. రాబోయే కాలంలో టెస్ట్, వన్డే, టీ-20 సారథ్య బాధ్యతలను పూర్తిగా గిల్‌కే అప్పగించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోందట. మూడు ఫార్మాట్లకు ఒకరే కెప్టెన్ అయితే డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం మంచిగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నారట. ఒక్కో ఫార్మాట్‌కు ఒక్కో కెప్టెన్ ఉంటే టీమ్ కల్చర్ దెబ్బతింటుందనేది మేనేజ్‌మెంట్ ఆలోచనగా తెలుస్తోంది.

గిల్‌కు ఇప్పటికే టెస్టు సారథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇటు టీ20ల్లోనూ సూర్యకుమార్ యాదవ్‌కు డిప్యూటీగా నియమించింది. వచ్చే ఏడాది పొట్టి కప్ తర్వాత ఎలానూ గిల్‌కు ఆ ఫార్మాట్లో కూడా కెప్టెన్సీ రావడం ఖాయం. అందుకే ప్రస్తుతం వన్డే సారథ్య బాధ్యతలు కూడా గిల్‌కే అప్పగించారని సమాచారం. ఆటగాడిగా రోహిత్ శర్మ వేరు. నాయకుడిగా పోషించే పాత్ర వేరు. నాయకుడిగా అతడు వ్యవహరించే తీరు భిన్నంగా ఉంటుంది. సారథిగా తనకంటూ ప్రత్యేక శైలి ఉంది. అయితే, తను ఇప్పుడు కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. అవి చాలా తక్కువగా జరిగే మ్యాచులు. దీంతో టీమ్ కల్చర్ డిస్టర్బ్ అయ్యే ప్రమాదం ఉంది. అన్ని ఫార్మాట్లకు ఒకరే సారథిగా ఉంటే డ్రెస్సింగ్ రూమ్‌లో మంచి వాతావరణం ఉండే అవకాశం ఉందని మేనేజ్‌మెంట్ ఆలోచించినగా బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

రోహిత్ శర్మ ఫామ్‌ను కాపాడుకోవడం చాలా ముఖ్యమని, అతడు నాయకుడిగా ఉంటూ బ్యాటర్‌గా రాణించలేకపోతే అయోమయం నెలకొంటుందని మేనేజ్‌మెంట్ అనుకుంటోంది. రోహిత్, కోహ్లీలను రెండేళ్ల తర్వాత జరిగే వన్డే ప్రపంచకప్ వరకు కాపాడుకోవాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించుకుందట. అందుకే వారిపై అదనపు బాధ్యతలు పెట్టకూడదని భావించి ఈ నిర్ణయం తీసుకుందట. ఏదేమైనా రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడంలో ప్రధాన కోచ్ గౌతం గంభీర్ కీలక పాత్ర పోషించినట్లు బీసీసీఐ వర్గాల మాటల ద్వారా స్పష్టం అవుతోంది.

# లంక ప్రీమియర్ లీగ్‌లో భారత ఆటగాళ్లు

శ్రీలంక వేదికగా జరిగే లంక ప్రీమియర్ లీగ్ ఆరో ఎడిషన్‌లో భారత ఆటగాళ్లు పాల్గొనన్నున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ 1 నుంచి 23 వరకు ఈ లీగ్ జరుగనుంది. ఈ ఎడిషన్ మొత్తం 24 రోజుల పాటు జరుగుతుంది. ఇందులో 20 లీగ్ స్టేజీ మ్యాచ్లు, 4 నాకౌట్ మ్యాచ్లు సహా మొత్తం 24 మ్యాచ్లు జరుగుతాయి. 5 ఫ్రాంచైజీలు పాల్గొనే ఈ -లీగ్ కోసం మూడు వేదికలు ఇదివరకే సిద్ధం చేయబడ్డాయి.

కొలొంబోని ప్రేమదాస స్టేడియం, క్యాండీలోని పల్లెకెలె స్టేడియం, డంబుల్లాలోని రణగిరి స్టేడియం ఈ మ్యాచ్లకు ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ లీగ్‌లో తొలిసారి భారత ప్లేయర్లు పాల్గొననున్నారని తెలుస్తుంది. ఇందుకోసం ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయని సమాచారం. బీసీసీఐ నిబంధనల ప్రకారం భారత ఆటగాళ్లు విదేశీ లీగ్‌లో పాల్గొనలేరు. రిటైర్డ్ ఆటగాళ్లు, నాన్ కాంట్రాక్ట్ ప్లేయర్లు, బీసీసీఐతో సంబంధాలు తెంచుకున్న ఆటగాళ్లకు మాత్రం ప్రత్యేక వెసులుబాటు ఉంటుంది. వీరు కూడా బీసీసీఐ నుంచి నామమాత్ర అనుమతి తీసుకోవాలి. లంక ప్రీమియర్ లీగ్ అధికారుల అభ్యర్థన మేరకు కొందరు నాన్ కాంట్రాక్ట్ ఆటగాళ్లను లంక



ప్రీమియర్ లీగ్ 2025లో పాల్గొనేందుకు బీసీసీఐ అనుమతి ఇచ్చినట్లు తెలుస్తుంది. వీరిలో టీమిండియా మాజీ ప్లేయర్లు, ఐపీఎల్ స్టార్లు సురేశ్ రైనా, యూసప్ పఠాన్, మనోజ్ తివారి, రాహుల్ శర్మ, తదితర ఆటగాళ్లు ఉన్నట్లు సమాచారం. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుంది.


# రోహిత్, కోహ్లి దేశవాళీల్లోనూ ఆడాలి



భారత వన్డే జట్టుకు శుభ్‌మన్ గిల్ సారథిగా ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియాతో త్వరలో ప్రారంభం కానున్న సిరీస్‌కు గిల్ కెప్టెన్‌గా టీమును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఇటీవల ప్రకటించింది. ఇప్పటివరకూ కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మ ఆటగాడిగా మాత్రమే కొనసాగుతాడని తేల్చింది. ఈ నేపథ్యంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ స్థానంలో గిల్‌కు అవకాశం ఇవ్వడం మంచి నిర్ణయమని అభిప్రాయపడిన ఆయన.. ఈ నిర్ణయం రాబోయే కాలంలో కొన్ని చేదు వార్తలకు ఆరంభమన్నాడు. దీంతో 'త్వరలో రోహిత్ రిటైర్మెంట్ తీసుకుంటాడా? అనే చర్చలకు ఊతమిచ్చినట్లు అయింది. వన్డే వరల్డ్ కప్ - 2027 కోసం రోహిత్ శర్మ సిద్ధంగా ఉంటాడని అనుకోవడం లేదు. ఇంటర్నేషనల్ క్యాలెండర్లో మన జట్టుకు రాబోయే రెండేళ్లలో ఎక్కువ వన్డేలు లేవు. సంవత్సరానికి ఆరేడు మాత్రమే ఆడితే వారికి సరైన మ్యాచ్ ప్రాక్టీస్ దొరకదు. వరల్డ్ కప్ కోసం ఆ సన్నద్ధత సరిపోదు. అందుకే శుభ్‌మన్ గిల్‌ను సిద్ధం చేసేందుకు బీసీసీఐ 'కెప్టెన్సీ' మార్పు నిర్ణయం తీసుకొని ఉండొచ్చని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు.

కేవలం అంతర్జాతీయ మ్యాచుల్లోనే ఆడితే రోహిత్, విరాట్ కోహ్లికి అవసరమైన ప్రాక్టీస్ దొరకదు. రాబోయే రెండేళ్లకు వారు ఎలా సిద్ధంగా ఉంటారో చెప్పలేకపోతే.. అభిమానులు మరిన్ని చేదు వార్తలను వినాల్సి వస్తుంది. 2027 వన్డే ప్రపంచకప్ కి బరిలోకి దిగుతామని బలంగా చెప్పాలనుకుంటే అంతర్జాతీయ వన్డేల్లోనే కాకుండా.. దేశవాళీలోనూ వారిద్దరూ ఆడాలి. విజయ్ హజారే వంటి ట్రోఫీల్లో పాల్గొనాలని గావస్కర్ స్పష్టం చేశాడు. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో భారత్ వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. ఆ టోర్నీలో వారి ఆటతీరుపైనే రోహిత్, విరాట్ భవితవ్యం ఆధారపడి ఉంది.

# సంజుని ఎందుకు తప్పించారు..



టీమిండియా మేనేజ్‌మెంట్ ఎప్పుడు ఎలా ఆలోచిస్తోందో అర్థం కావడం లేదని మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ (క్రిష్ శ్రీకాంత్) వ్యాఖ్యానించాడు. అందుకు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టే నిదర్శనమన్నాడు. ఇటీవల ఎంపిక చేసిన జట్టులో కేఎల్ రాహుల్‌ను సెలక్షన్ కమిటీ ప్రధాన వికెట్ కీపర్ గా తీసుకుంది. అతడికి బ్యాకప్‌గా ధ్రువ్ జురెల్‌ను ఎంపిక చేసింది. ఈ విషయంలో క్రిష్ తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. చివరిగా ఆడిన వన్డే మాచ్‌లో సెంచరీ చేసిన బ్యాటర్ సంజు శాంసన్‌ను కాదని కొత్త వారికి అవకాశం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించాడు. అలాగే సంజు బ్యాటింగ్ ఆర్డర్ విషయంలోనూ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరు విస్మయం కలిగిస్తోందన్నాడు. సంజు శాంసన్ విషయంలో మేనేజ్‌మెంట్ తీరు సరిగా లేదు. చివరిసారిగా అతడికి 2023లో వన్డే జట్టులో ఛాన్స్ ఇచ్చారు. అప్పుడు సెంచరీ కూడా చేశాడు. అయినా ఆ తర్వాత పక్కన పెట్టేశారు. టీ20 జట్టులోకి తీసుకున్నా బ్యాటింగ్ ఆర్డర్లో తెగ మార్పులు చేస్తున్నారు. ఓపెనర్ గా ఆడించారు, కొన్నిసార్లు వన్‌డౌన్‌లో, మరికొన్నిసార్లు 5వ ప్లేస్, ఏడో ప్లేస్, ఎనిమిదో ప్లేస్.. ఇలా అతనికి ఒక స్థానమంటూ కచ్చితంగా లేకుండా పోయింది. ఇప్పుడు వన్డే జట్టులోకి ధ్రువ్ జురెల్‌ను తీసుకున్నారు. సంజుకు కనీసం జట్టులో అవకాశం కూడా ఇవ్వలేదని క్రిష్ తప్పుబట్టాడు. ప్రతి సిరీస్ కు ఆటగాళ్లను మారుస్తూ వెళ్లడం వల్ల జట్టుకు నష్టమే ఎక్కువ. ఆటగాళ్లలోనూ అయోమయం కలుగుతుంది. యశస్వి జైస్వాల్ విషయంలోనూ ఇలానే చేస్తున్నారు. ఇలా జట్టులో మార్పులు చేస్తూ పోతే ప్లేయర్ల ఆత్మవిశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని క్రిష్ అన్నాడు. 2021లో వన్డే అరంగేట్రం చేసిన సంజు ఇప్పటివరకు కేవలం 16 మ్యాచులే ఆడాడు. ఒక సెంచరీ, మూడు అర్ధశతకాలతో 510 పరుగులు చేశాడు. ఇక ధ్రువ్ జురెల్ వన్డేలో ఇంతవరకు ఆడలేదు. ఆస్ట్రేలియా సిరీస్‌లో రాహుల్‌తో పాటు తుది జట్టులో ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కీపర్‌గా పెద్దగా అవకాశాలు రాకపోయినా.. బ్యాటర్‌గా ఇటీవల ధ్రువ్ రాణిస్తుండటమే కారణంగా చెబుతున్నారు.

## కేజీఎఫ్‌ను దాటేసిన 'కాంతార: చాప్టర్ 1'




కన్నడ హీరో రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన లేటెస్ట్ మూవీ 'కాంతార: చాప్టర్ 1'. ఈ ఏడాది దసరా కానుకగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. కాంతార మూవీకి ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమాకు తొలి రోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా దూసుకెళుతోంది. తొలి మూడు రోజుల్లోనే రూ.235 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. దేశవ్యాప్తంగా చూస్తే కాంతార చాప్టర్-1 నాలుగు రోజుల్లోనే రూ. 232.75 కోట్ల నెట్ కలెక్షన్లు వసూలు చేసింది. గ్రాస్ పరంగా చూస్తే రిలీజైన నాలుగు రోజుల్లో రూ.300 కోట్ల క్లబ్‌కు చేరువలో ఉంది. తొలి రోజు రూ.89 కోట్ల భారీ వసూళ్లను నమోదు చేసిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అదే జోరు కొనసాగిస్తోంది. ఇలాగే రూ. 300 కోట్ల మార్క్ త్వరలోనే అధిగమించనుంది.

కాగా.. ఇప్పటికే ఈ సినిమా కన్నడలో ఆల్ టైమ్ అత్యధిక వసూళ్లు సాధించిన మూడో చిత్రంగా నిలిచింది. ఈ జాబితాలో యశ్ నటించిన కేజీఎఫ్: చాప్టర్ 1ను అధిగమించింది. కాంతార, కేజీఎఫ్ చాప్టర్ 2 తర్వాత స్థానంలో ఈ చిత్రం నిలిచింది. కాంతార రూ. 408 కోట్లు సాధించగా.. కేజీఎఫ్-2 రూ. 1,215 కోట్లు వసూలు చేసింది. 'కాంతార: చాప్టర్ 1' చిత్రంలో రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించారు.

## ఓజీ.. 11 రోజుల్లో
# రూ.308 కోట్లు

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఊహించినట్టే 'ఓజీ' కలెక్షన్లలో రికార్డు సృష్టించింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ అత్యధిక వసూళ్లు (గ్రాస్) సాధించిన తెలుగు సినిమాగా నిలిచింది. సెప్టెంబరు 25న విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 11రోజుల్లో రూ.308 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. 'రూల్స్ లేవు. చట్టాలు లేవు. గంభీర 'లా' మాత్రమే ఉంది. ఇతడే ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్' అంటూ చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్.. ఎక్స్‌లో సినిమా వసూళ్ల వివరాలు ప్రకటించింది.

విడుదల రోజే 'ఓజీ' రూ.154 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే. తొలిరోజు ఈ స్థాయి కలెక్షన్లు పవన్ కల్యాణ్ కెరీర్లోనే రికార్డు. దాదాపు రూ.300 కోట్ల కలెక్షన్లతో వెంకటేష్, అనిల్ రావిపూడి -సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పటివరకు ఈ ఏడాదిలో టాప్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఫుల్ కలెక్షన్లను 'ఓజీ' 11 రోజుల్లోనే అధిగమించింది. వీరాభిమాని దర్శకుడై సినిమా చేస్తే ఎలా ఉంటుందో సుజీత్ 'ఓజీ'తో చూపించారు. ఓజాస్ గంభీరగా పవన్‌ను తెరపై స్టైలిష్‌గా ఆవిష్కరించారు. ఈ సినిమా, దాని విజయం కేవలం ట్రైలర్ లాంటివన్న సుజీత్.. భవిష్యత్తులో దానికి రెట్టింపు సందడి ఉంటుందని ప్రీక్వెల్, సీక్వెల్‌పై ఖరారు చేశారు.



## ఆ పాటను అనుకోకుండా తీశాం..

నేషనల్ క్రష్ రష్మిక పేరు రెండు రోజులుగా సోషల్ మీడియాలో మార్మోగిపోతుంది. విజయ్ దేవరకొండతో ఆమె నిశ్చితార్థం జరిగిందంటూ సన్నిహిత వర్గాలు చెప్పడం, మరో పక్క ఆమె నటించిన సినిమాలు విడుదలకు సిద్ధం కావడంతో సోషల్ మీడియాలో ఆమె గురించి చర్చ ఎక్కువగా ఉంది. అధికారికంగా కాకపోయిన నిశ్చితార్థం వార్త బయటకు రాగానే ఎక్స్‌లో ఆమె ట్రెండింగ్‌లోకి వెళ్లింది. తాజాగా ఆమె ఇన్‌స్టాలో పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా విడుదలైన 'థామా' సాంగ్ గురించి ఆమె పోస్ట్‌లో వివరించారు. ఇటీవల ఈ సినిమా నుంచి 'నువ్వు నా సొంతమా' అనే పాట విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో రష్మిక గ్లామర్, డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకుంటోంది. అయితే ఈ పాట ఎలా కార్యరూపం దాల్చిందో, దాని వెనకున్న ఆసక్తికర విషయాలు చెబుతూ రష్మిక పోస్ట్ పెట్టారు.

మేము దాదాపు 12 రోజుల పాటు ఓ ప్రదేశంలో షూటింగ్ చేశాం. ఆ చివరిరోజు మా దర్శకనిర్మాతలకు ఓ ఆలోచన వచ్చింది. ఈ ప్లేస్ ఇంత బాగుంది కదా మనం ఇక్కడ సాంగ్ షూట్ ఎందుకు చేయకూడదు అనుకున్నారు. అనుకోకుండా వచ్చిన ఆ ఆలోచన అందరికీ నచ్చింది. ఆ లొకేషన్ నాకు కూడా నచ్చింది. దీంతో 3-4 రోజుల్లో మేం రిహార్సల్స్ చేసి 'నువ్వు నా సొంతమా' చిత్రీకరణ చేశాం. సాంగ్ చిత్రీకరణ పూర్తయ్యాక అందరం ఆశ్చర్యపోయాం. ప్లాన్ చేసిన వాటికంటే ఇది చాలా బాగా వచ్చింది. ఈ పాటను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న చిత్రమిది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకుడు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ సినిమా ఇది. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది. ఆ తరువాత రష్మిక నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## లోక చాప్టర్ 1.. చిన్న చిత్రాల్లో రికార్డు వసూళ్లు

దుల్కర్ సల్మాన్ నిర్మాణంలోతెరకెక్కిన 'లోక చాప్టర్ 1: చంద్ర' మలయాళ ఇండస్ట్రీలో సంచలన విజయం సాధించింది. ఇప్పటివరకు మలయాళంలో చిన్న బడ్జెట్ సినిమాల చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. దేశంలో 152.96 కోట్లు కలెక్ట్ చేయగా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికి రూ. 297కోట్లు వసూలు చూసిన ఈ చిత్రంత్వరలోనే రూ.300కోట్ల మార్కును దాటుతుందని చెబుతున్నారు. 'లోకా' సినిమా అన్నిభాషల్లోకలిపి రూ.152.96 కోట్లు వసూలుచేయగా, మలయాళ వెర్షన్ రూ.119.46కోట్లు వసూలు చేసింది. దీనితో ఈసినిమా ఇప్పుడు మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా నిలిచింది. మోహన్ లాల్ నటించిన 'తుడరుమ్' సినిమా రూ.118.6కోట్లు వసూలు చేసింది.

కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించగా, దుల్కర్ సల్మాన్ నిర్మించారు. విడుదలై 38 రోజుల్లో దక్షిణాదిలో అత్యధిక వసూళ్లు సాధించిన మహిళా ప్రధాన చిత్రంగా గుర్తింపు తెచ్చుకుంది.

దేశంలోనే విమెన్ సెంట్రిక్ చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రాల్లో రెండో స్థానంలో ఉంది సినిమా. ఈ మధ్యకాలంలో కలెక్షన్ పరంగా ఈ చిత్రం మలయాళ చరిత్ర నంబర్ వన్ గ్రాసర్ అని చెబుతున్నారు. ఇక గ్లోబల్ స్థాయిలో రూ. 297కోట్లు వసూలు చేసిన ఈ చిత్రం, త్వరలోనే రూ.300 కోట్ల మార్క్ దాటే దిశగా పయనిస్తోంది.'లోక' యూనివర్స్‌లో మొత్తం ఐదు చాప్టర్లు రాబోతున్నాయి.

రాబోయే సినిమాల్లో టోవినో థామస్, మమ్ముట్టి ముఖ్య పాత్రల్లో కనిపించే అవకాశం ఉంది.



## ది రాజాసాబ్ ..
## 40 మిలియన్ల వ్యూస్



ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది రాజాసాబ్' సంక్రాంతి బరిలో సందడి చేయనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియాస్థాయితో నిర్మిస్తున్న ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలు.సంజయ్‌దత్ ముఖ్య కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ చివర దశలో ఉంది. ఈ వారం నుంచి యూరప్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించనున్నారు. దీనికోసం చిత్ర బృందం ఇప్పటికే అక్కడికి చేరుకుంది. ఈషెడ్యూల్‌లో నాయకానాయికలపై రెండుపాటలు చిత్రీకరించనున్నారు. మరోవైపు నిర్మాణానంతర పనులు శరవేగంగాజరుగుతున్నాయి.ఇందులో ప్రభాస్ రెండు భిన్నమైన కోణాల్లో కనిపిస్తారు. ఇటీవలేఈ సినిమా ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకుతీసుకొచ్చారు.మొత్తం మీద ఈ ట్రైలర్ 40మిలియన్ల డిజిటల్‌వ్యూస్ సాధించి ట్రెండింగ్‌లో ఉంది. విజువల్‌గా ఈ ట్రైలర్ ప్రేక్షకులను కట్టిపడేసింది. ప్రభాస్ వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. తమన్‌బీజీఎంలోని వేరియేషన్స్ రాజాసాబ్ ట్రైలర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి.

## ఆ పాత్ర చేయకూడదని చాలా ప్రయత్నించా..

అక్కినేని నట వారసుడిగా జోష్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు నాగ చైతన్య. మొదటి సినిమాతో ఆశించిన ఫలితాన్ని అందివ్వలేక పోయినా జయాపజయాలను పక్కన పెట్టి సినిమాలు చేస్తూ స్టార్ హీరోగా ఎదుగుతూ వస్తున్నాడు. తండేల్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారిన చైతన్య.. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' (Jayammu Nischayammu Raa) కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని నాగచైతన్య చెప్పారు. వాటినుంచి నేర్చుకొని పాజిటివ్ ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. అక్కినేని, దగ్గుబాటిల వారసుడిగా పెరగడం,కాలేజ్ కబుర్లు, పరాజయాలు, అవమానాలు.. ఇలాప్రతి విషయాన్నీ కూడా ఈ షోలో చెప్పుకొచ్చాడు. ఇక తన కెరీర్‌లోనే గుర్తుండిపోయే క్యారెక్టర్ అంటే మహానటి సినిమాలో తాత ఏఎన్నార్ పాత్ర చేయడమే అని చెప్పుకొచ్చిన చైతన్య ఆ సినిమా చేయకుండా ఉండడానికి చాలా ప్రయత్నించానని చెప్పుకొచ్చాడు. కానీ, నాగ్ అశ్విన్ అస్సలు వదల్లేదని, అందుకే చేయాల్సి వచ్చిందని తెలిపాడు. నాగ్, నేను చాలా మంచి ఫ్రెండ్స్. మహానటి సినిమా చేస్తున్నప్పుడు అందులో తాతగారి పాత్ర నన్ను చేయమని అడిగాడు. నేను నో చెప్పా. ఆయనలా చేయడం ఎవరివల్ల కాదు. అది అసాధ్యం. ఆ సినిమా చేయకుండా ఉండడానికి నేను చాలా ప్రయత్నించాను. అదే సమయంలో సవ్యసాచి చేస్తున్నా. అప్పుడు నాకు గడ్డం ఉంది. అదే విషయాన్నీ చెప్పి తప్పించుకోవాల నుకున్నాను. నాగీ.. ఈ సినిమా చేస్తున్నా.. దీనికి గడ్డం కావాలి. నేను తాతగారి పాత్ర చేయలేను అని చెప్పాను. నాగీ అప్పుడు వెళ్ళిపోయి నెల తరువాత వచ్చాడు. నా గడ్డాన్ని విఎఫ్ఎక్స్ లో తీసేసి.. హెయిర్ పెట్టి చాలా పర్ఫెక్ట్ గా చూపించాడు. నేను షాక్ అయ్యాను. బయట గడ్డం లేకుండా ఎలా ఉంటానో అచ్చు అలానే ఉంది. కచ్చితంగా ఈ పాత్ర నువ్వే చేయాలి చై అన్నాడు. దాంతో ఓకే అనేశాను.




ఆ తరువాత నాకే అనిపించింది. నేను చేయకపోతే తాత పాత్రలో మరొక నటుడు చేసేవాడు. తాత పాత్రలో వేరేవాళ్లు చేయడానికి నా మనసు అంగీకరించదు. నేనుండగా తాత పాత్ర ఇంకెవరో ఎందుకు చేయాలి అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించా" అని నాగచైతన్య చెప్పారు.